www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 153 | శుక్రవారం, ఫిబ్రవరి 23 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## గద్దెలపై కొలువుదీరిన
# సమ్మక్క,సారలమ్మ

**తల్లుల రాకతో గద్దెలవైపు ఎగబడిన జనం - నిర్విఘ్నంగా అమ్మవార్ల రాక - భక్త జనసంద్రంగా మారిన మేడారం**

**మేడారం (క్విక్ టుడే) :** మేడారం మహా జనసంద్రమైంది. తల్లుల కోసం నలుదిశల నుంచి పరుగుపరుగున తరలివచ్చిన బిడ్డలతో మహారణ్యం జనారణ్యమైంది. ఎటుచూసినా జనమే జనం. అమ్మగద్దెలను దర్శించుకోవాలని వస్తున్న జనం అంతా చీమల దండులా కనిపిస్తోంది. జంపన్నవాగులో జనం స్నానాలను ఆచరించి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. భక్తులు వేయికళ్లతో ఎదురు చూస్తున్న తరుణం ఆసన్నమైంది. మేడారంలో సమ్మక్క ఆగమన పూజలు ప్రారంభమయ్యాయి. చిలుకలగుట్ట నుంచి సమక్కను తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్టించారు. కుంకుమభరణి రూపంలో ఉన్న సమ్మక్కను కోయ పూజారులు గద్దెపై ప్రతిష్టించడంతో ప్రధాన ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. కాగా.. ఇప్పటికే సారమ్మను ఆదివాసీ పూజారులు కొమ్మ బూరలు ఊదుతూ, డోలు వాయిద్యాలతో తీసుకువచ్చి మేడారంలోని గద్దెపై ప్రతిష్టించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు కూడా గద్దెలపై కొలువుదీరారు. చివరగా సమక్క రాకతో జాతరలో కీలక ఘట్టం మొదలయ్యింది. సమక్క గద్దెపైకి చేరడంతో భక్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. నాలుగు రోజుల పాటు జరిగే మేడారం మహాజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం మహా జాతరకు దేశం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తుండటంతో మేడారం భక్తజనసంద్రంగా మారింది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్ల గద్దెలను భక్తులు దర్శించుకుంటున్నారు. ఇసుకేస్తే రాలనంతగా మేడారం ప్రాంగణం జనంతో నిండిపోయింది. గద్దెల దగ్గర భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది. మేడారం పరిసర ప్రాంతాలు గూడారాలతో పరుచుకున్నాయి. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి



నుంచి గోవిందరాజు ఇప్పటికే చేరుకోగా.. సారలమ్మ రాకతో మేడారం దేవనగరిగా మారిపోయింది. కన్నెపల్లి కల్పవల్లి పాదస్పర్శతో మహాజాతర తొలిఘట్టం ప్రారంభమైంది. రెండేండ్ల ఎదురుచూపుల తర్వాత సమ్మక్క,సారలమ్మ బుధవారం గద్దెలకు చేరుకోవడంతో మేడారం భక్తిపారవశ్యంతో ఊగిపోయింది. కన్నెపల్లి- మేడారం దారంతా భక్తజనం ప్రణమిల్లింది. జంపన్నవాగు జన సందోహంతో పరవళ్లు తొక్కింది. తల్లి సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి గద్దెపైకి స్వాగతించేందుకు మేడారం ఒళ్లంత కండ్లు చేసుకొని పులకించింది. మేడారం మహా జాతరలో తొలి ఘట్టం బుధవారం నిర్విఘ్నంగా పరిపూర్ణమైంది. కన్నెపల్లి నుంచి తరలివచ్చిన సారలమ్మ బుధవారం అర్ధరాత్రి గద్దెను అలంకరించింది. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు తరలివచ్చి మేడారం గుడి వద్ద సారలమ్మకు స్వాగతం పలికారు.

మిగతా 3లో...

## కరెంట్ కట్ చేస్తే...
# సస్పెన్షనే

- ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కుట్రలను సహించం
- విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై సీఎం రేవంత్ ఆగ్రహం



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలుచోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తుశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు.

మిగతా 3లో...



## నేడు మేడారం జాతరకు
# సిఎం రేవంత్

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** ఆసియాలో అతి పెద్ద గిరిజన కుంభమేళా మేడారం జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 23న శుక్రవారం వెళ్ళనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ఆయన వెళతారు. మేడారం జాతర బుధవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ జాతర ఈ నెల 24 వరకు కొనసాగుతోంది.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం
# కట్టుబడి ఉంది

- అందుకే చెరకు మద్దతు ధరలను పెంచాం
- రైతుల ఆందోళనపై తొలిసారి ప్రధాని మోడీ స్పందన



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తొలిసారిగా స్పందించారు. కేంద్రం చెరకు పంటకు గిట్టుబాటు ధరను పెంచిన నేపథ్యంలో గురువారం ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'దేశవ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు సంబంధించి ప్రతి డిమాండ్‌ను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ నేపథ్యంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడింది. చెరకు కొనుగోలు ధర పెంపునకు ఆమోదం లభించింది. దీంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని మోదీ పోస్టు చేశారు. బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ చెరకు గిట్టుబాటు ధరను పెంచింది. గతంతో పోలిస్తే క్వింటాల్‌కు రూ.25 పెంచింది.దీంతో మద్దతు ధర

మిగతా 4లో...

## పట్టాలపైకి మరో
# రెండు గ్యారెంటీలు

- గృహజ్యోతి,గ్యాస్ సిలిండర్ పథకాల అమలు
- 27 లేదా 29న అమలుకు రంగం సిద్ధం
- కేబినేట్ సబ్‌కమిటీలో సీఎం రేవంత్ చర్చ
- విధివిధానాలపై సమగ్రంగా సమీక్ష



వివరాలు 4లో

## కాంగ్రెస్ వ్యూహాత్మక
# అడుగులు

- పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం కసరత్తు
- బిఆర్ఎస్‌ను అణచివేసేలా వ్యూహాలు
- క్షేత్రస్థాయి నుంచి నరుక్కువస్తున్న రేవంత్

వివరాలు 2లో

## మేడారం జాతర
# ఆత్మగౌరవ ప్రతీక



శుభాకాంక్షలు తెలిపిన మాజీ సిఎం కెసిఆర్

వివరాలు 4లో



# ఐశ్వర్యారాయ్‌పై రాహుల్ వ్యాఖ్యల దుమారం

**మహిళల పట్ల రాహుల్‌కు సదభిప్రాయం లేదు - మండిపడ్డ బిజెపి శ్రేణులు**

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ బచ్చన్‌ను ఉద్దేశించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయోధ్యలో సామాన్యులకు ఆహ్వానం లేదని, కేవలం బచ్చన్ కుటుంబం, ఐశ్వర్య డ్యాన్స్ మాత్రమే కనిపించిందని జోడోయాత్రలో వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. ఐశ్వర్యపై కించపరిచే వ్యాఖ్యలు చేసి, రాహుల్ మరింత దిగజారిపోయారని ఆరోపించింది. స్వయంకృషితో ఎదిగిన మహిళల పట్ల రాహుల్ భయంకరమైన స్వభావాన్ని కలిగి ఉన్నారంటూ విమర్శలు గుప్పించింది. సీన్‌లోకి కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను కూడా

మిగతా 4లో...

# సూర్యాపేట డీఎస్పీ రవిని సన్మానించిన ఆదిమల్ల మణి రాజ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 22 (క్విక్ టుడే) :** సూర్యాపేట డీఎస్పీ జి.రవి ని మర్యాద పూర్వకంగా కలిసి ఇన్ హెూం గ్రీన్ హెూం ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణి రాజు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా మణిరాజ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అనే విషయాన్ని వివరించి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ మొక్కను బహూకరించారు.

# టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళికి సన్మానం



**నల్లగొండ, ఫిబ్రవరి 22 (క్విక్ టుడే) :** నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి నితెలంగాణ మాదిగ విద్యార్థి రాష్ట్ర సమాఖ్య కార్యదర్శి, కాంగ్రెస్ యువజన నాయకులు పరంగి సురేష్ డీసీఎంఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అందాల్సిన అన్నిరకాల అంశాలపై దృష్టి సారించి, సాధించడంతోపాటు ఉద్యోగుల భద్రత, సంక్షేమం కోసం కృషి చేయాలని కోరాడు. ఆయన వెంట జిల్లా నాయకులు ముదిగొండ్ల అశోక్ ఉన్నాడు.

# నేడు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటును సందర్శించనున్న డిప్యూటీ సీఎం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటును శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించనున్నారు. ఉదయం 8 గంటలకు ప్రజాభవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి దామరచర్లకు 10.30 గంటలకు చేరుకుంటారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో కలిసి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటును సందర్శించి అక్కడ జరుగుతున్న పురోగతి పనులను పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష చేస్తారు. తిరిగి మధ్యాహ్నం రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన జైళ్లశాఖ డీజీ డా. సౌమ్యమిశ్రా



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (క్విక్ టుడే) :** నల్లగొండ పట్టణం, మన్నెంచెలకలో ఏర్పాటు చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జైళ్లశాఖకు చెందిన స్థలాన్ని ఇవ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి జైళ్ల శాఖ అంగీకారం తెలిపింది. గురువారం సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డా. సౌమ్య మిశ్రా కలిశారు. పీహెచ్ సీ ఏర్పాటుకు కావాల్సిన స్థలానికి సంబంధించిన అంశాలపై మంత్రితో చర్చించారు. నల్లగొండ కలెక్టర్ తో సమావేశం ఏర్పాటు చేసి స్థలాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని ఆమె మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జైళ్లశాఖ డీఐజీ డా. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నల్లగొండజిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 22 (క్విక్ టుడే) :** లఈ నెల 28 నుంచి మార్చి 19 వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. గురువారం ఆయన ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాలో 50 పరీక్షా కేంద్రాల్లో 32,895 మంది విద్యార్థులు, 10వ తరగతికి సంబంధించి 473 పరీక్షా కేంద్రాల్లో 19,715 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్రతతో పాటు, తాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ కమీషనర్లు, గ్రామ పంచాయతీ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర మందులతో ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ,



ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను, పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అనుకూలంగా ఉండేలా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను మూసేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, అనుమతించరాదని తెలిపారు. అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రు నాయక్, జిల్లా విద్యాధికారి భిక్షపతి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ యూసఫ్ షరీఫ్ ఉన్నారు.

# పీర్జాదిగూడలో పంచముఖి హనుమాన్ ఆలయం ప్రారంభం



**- హాజరైన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

**పీర్జాదిగూడ, క్విక్ టుడే :**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ రాయంచ కాలనీలో నూతనంగా నిర్మించిన పంచముఖి హనుమాన్ దేవాలయం, రామాలయంలను గురువారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు.

డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్ కొల్తూరి మహేష్ కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొడె పోచయ్య, బచ్చ రాజు, నాయకులు లేతా కుల రఘుపతి రెడ్డి, బోడిగే కృష్ణ గౌడ్, ఆకుల సత్యనారాయణ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా సినిమా ప్రదర్శన

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (క్విక్ టుడే) :** పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులను మోటివేట్ చేయడానికి గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్.. 12%ష్ట్ర% ఫెయిల్ సినిమాను థియేటర్లలో ఫ్రీగా ప్రదర్శించారు. మనోజ్ కుమార్ శర్మ అనే ఐపీఎస్ ఆఫీసర్ రియల్ స్టోరీతో రూపొందిన 12తో ఫెయిల్ చిత్రాన్ని నల్గొండ పట్టణంలోని నాలుగు థియేటర్లలో రెండు షోలను విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా చూపించారు. ఎన్జీ కాలేజీ, విమెన్స్ కాలేజీలకు చెందిన దాదాపు 2500మంది స్టూడెంట్స్ ఈ సినిమాను చూశారు. విద్యార్థులతో కలిసి సినిమా వీక్షించిన గుత్తా అమిత్ రెడ్డి 12తో ఫెయిల్ చిత్రం ఇన్‌స్పైరింగ్ జర్నీ అని అన్నారు. స్టూడెండ్స్, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యే వారికి బాగా కనెక్ట్ అవుతుందన్నారు. విద్యార్థుల్లో ఇన్సిపిరేషన్ నింపేందుకు ఈ చిత్రాన్ని ఉచితంగా చూపించినట్టు చెప్పారు. 12%ష్ట్ర% ఫెయిల్ సినిమా చూసిన విద్యార్థులు ఏమోషనల్ అయ్యారు. ఇన్సిపిరేషన్ తీసుకొచ్చే ఈ సినిమాను తమకు చూపించిన గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు

## క్షేత్రస్థాయి నుంచి నరుక్కువస్తున్న రేవంత్

**హైదరాబాద్,ఫిబ్రవరి 22:** అటు నుంచి నరుక్కు వద్దాం అన్న రీతిలో కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెడాతమన్న రీతిలో రాజకీయాలు ఉండబోతున్నాయి. ఆ పార్టీని లేవకుండా చేయాడమే ప్రధాన వ్యూహంగా రాజకీయం నడుస్తోంది. ఇటీవల రాజ్యసభ ఎన్నికల్లో మూడో అబ్యర్థిగా పోటీ పెట్టాలన్న ఆలోచన ఉన్నా కాంగ్రెస్ ఎందుకనో మిన్నకుంది. బిఆర్ఎస్‌కు ఛాన్స్ ఇచ్చింది. వద్దిరాజు ఎంపిగా గెలుపొందారు. అవసరాన్ని బట్టి ఎంపిలు, ఎమ్మెల్యేలు ఎప్పుడైనా అధికార పార్టీలో చేరడం ఖాయం. తాజా రాజకీయాల్లో అధికారంలో లేకుండా ఉండలేకపోతున్నారు. అధికార పార్టీలో ఎప్పుడు దుంకుదామా అన్న ఆత్రుతతో ఉన్నారు. అయితే గతానికి భిన్నంగా తెలంగాణ కాంగ్రెస్ వ్యవహరిస్తోంది. చాలా దూకుడుగా ఉండే సిఎం రేవంత్ రెడ్డి ఆచితూచి వ్యవహరిస్తున్నారు. వెంటనే ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఎందుకంటే వారు ఎప్పుడైనా పార్టీలో చేరుతారు. అందుకే జాగ్రత్తగా వెళుతున్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునేలా చేస్తున్నారు. ఎందుకంటే రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే గ్రామస్థాయిలో కేడర్‌ను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుంది. ఇదే వ్యూహంతో సిఎం రేవంత్ ఇప్పుడు ముందుకు సాగుతున్నారు. అందుకే కాంగ్రెస్ క్షేత్రస్థాయి రాజకీయం మారుతోంది. మరోపక్క, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడం దృష్టి పెట్టిన కాంగ్రెస్ కూడా మునిసిపాలిటీలపై పట్టుకోసం అడుగులు వేస్తోంది. లోక్‌సభ ఎన్నికల సమయానికి రాష్ట్రంలో సగానికిపైగా మున్సిపాలిటీలను తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్



లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను బలహీన పరిచేందుకు గతంలో బీఆర్ఎస్ ఏ ఎత్తుగడలు వేసిందో అవే ఎత్తులను హస్తం నేతలు ఇప్పుడు అమలు చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలు జరగడానికి ఇంకా ఏడాది గడువు ఉండడంతో మెజారిటీ పాలక వర్గాలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుందని గుర్తించవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలిచిన అభ్యర్థులు అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గూటికి చేరడం చూశాం. బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే ఈ సీన్ రివర్స్ అయ్యింది. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. గతంలో కాంగ్రె÷–సను వీడి బీఆర్ఎస్‌లో చేరిన వారు కూడా సొంతగూటికి చేరుతున్నారు. మునిసిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలు అధికమయ్యాయి. ఇన్నాళ్లూ బీఆర్ఎస్ చేతిలో ఉన్న మునిసిపాలిటీ పాలకవర్గాలు ఒక్కొక్కటిగా హస్తగతం అవుతున్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికలు వల్లనైతేనేమి, ఎక్స్ అఫీషియో ఓట్లు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల ఫిరాయింపుల వల్లనైతేనేమి రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీల్లో 90 శాతానికి పైగా బిఆర్ఎస్ పార్టీకే దక్కాయి.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# హర్యానా పోలీసుల ఫాసిస్ట్
# హంతక దాడిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం

**- కాల్పుల్లో పాల్గొన్న పోలీసులను విధుల నుండి తొలగించాలి**
**- అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఐ.కె.ఎమ్.ఎస్) ఆధ్వర్యంలో నిరసన**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (క్విక్ టుడే ) :** హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కర్కశంగా జరిపిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభకరన్ సింగ్ బుధవారం సాయంత్రం మరణించాడు. ఈ నరహంతకు దాడిని ఖండిస్తూ ఏఐకేఎంఎస్ - ఎస్ కే యం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద ఫాసిస్ట్ హర్యానా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా సిపిఐ (ఎమ్ -ఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి మాట్లాడుతూ బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేశారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన (పంటకు ఎం.ఎస్.పి ) పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని, రుణ విమోచన చట్టం తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని, మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిక్ గా ఉపసంహరించుకోవాలని, ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతంగ పోరాటంలో మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వ ,కార్పొరేట్, మతతత్వ విధానాలకు నిదర్శనమని సిపిఐ (ఎమ్ -ఎల్ ) న్యూడెమోక్రసీ నాయకులు తెలిపారు.

ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటంతో సాగు చట్టాల ఉపసంహరణకు, రైతుల పంటలకు ఎం ఎస్ పి ఇస్తామన్న నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా, తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయమైన ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి, నిర్బంధం, అణిచివేత ద్వారా ఉద్యమాన్ని ఆపాలనుకోవడం ఫాసిస్ట్ ఆలోచన తప్ప వేరు కాదని పేర్కొన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పుల ను ఖండించవలసిందిగా ప్రజలను, ప్రజాస్వామిక వాదులను మేధావులను కోరుతున్నది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్,పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, రైతు-కూలీ సంఘం,ఐ ఎఫ్ టీ యు నాయకులు అక్కినపల్లి అంజి,బోగరాజు రమేష్,జంజరాల క్రాంతికుమార్,బేజికంటే శంకర్,బొమ్మపాల అశోక్,లింగంపల్లి యాదగిరి,గాదగొని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల సీతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ, ఫిబ్రవరి 22 (క్విక్ టుడే) :**
దామరచర్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాల సత్యనారాయణ తల్లి బాల సీతమ్మ ఇటీవలే స్వర్గస్తులయినారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ శ్రీ. గుత్తా సుఖేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తో కలిసి దామరచర్లలో వారి స్వగృహమునందు బాల సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట మాజీ %ూవీజ% వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ఎంపీటీసీలు సోము సైది రెడ్డి, ధీరావత్ శారద పాచ్చు నాయక్, మండల కో-ఆప్షన్ మెంబర్ నాగుల్ మీరా, పడిగేపాటి పెద్ద కోటి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, సోమయ్య, గణపవరపు కృష్ణయ్య, రాంరెడ్డి, లాల్ అహ్మద్, కొనకంచి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# కుర్రారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రభుత్వ విప్

**- చిన్న మేడారం జాతరలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య**



**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** రాజపేట మండలం కుర్రారం గ్రామంలో చిన్న మేడారం సమ్మక్క సారలమ్మలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శించుకున్నారు. ఆయనతోపాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ, ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే అమ్మవార్లను వేడుకున్నారు.

# పాము కాటుకు కొత్త విరుగుడు..
# సింథటిక్ యాంటీబాడీ డెవలప్ చేసిన శాస్త్రవేత్తలు



**న్యూఢిల్లీ:** బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ సైన్స్ శాస్త్రవేత్తలు అద్భుతం సృష్టించారు. పాము కాటుకు కొత్త తరహా విరుగుడును కనుగొన్నారు. పాము విషాన్ని నిర్వీర్యం చేసే కృత్రిమ యాంటీబాడీలను తయారు చేశారు. దాదాపు అన్ని రకాల పాము విషాలకు ఆ యాంటీబాడీలు విరుగుడుగా పనిచేయనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన స్టడీని ఇటీవల జర్నల్ సైన్స్ ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్‌లో ప్రచురించారు. హెచ్ఐవీ, కోవిడ్-19 రోగుల్లో యాంటీబాడీ స్క్రీనింగ్ కోసం వాడిన విధానాన్ని.. సింథటిక్ యాంటీబాడీలు తయారు చేసేందుకు అనుసరించారు. ఆ ప్రక్రియలోనే విషాన్ని నిర్వీర్యం చేసే కొత్త విధానాన్ని డెవలప్ చేశారు. తొలిసారి ఆ టెక్నిక్ ద్వారా పాము కాటుకు చికిత్స చేస్తున్నట్లు ఐఐఎస్ పీహెచ్‌డీ విద్యార్థి సెంజి లక్ష్మి తెలిపారు.అమెరికాకు చెందిన స్క్రిప్స్ రీసర్చ్ ఇన్స్‌టిట్యూట్ పరిశోధకులు కూడా ఆ బృందంలో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని రకాల విష సర్పాల నుంచి రక్షణ పొందే రీతిలో యూనివర్సల్ యాంటీబాడీని డెవలప్ చేస్తున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. కోబ్రా, కింగ్ కోబ్రా, క్రెయిట్, మాంబా లాంటి ప్రమాదకర సర్పాలు ఆ లిస్టులో ఉన్నాయి.విషం విరుగుడు కోసం తయారు చేసిన మందులో కేవలం 10 శాతం మాత్రమే యాంటీబాడీలు ఉంటాయని పరిశోధకులు చెప్పారు. విషంలో ఉండే కీలకమై త్రి ఫింగర్ టా క్సిన్(3 ఎఫ్‌టీఎక్స్)ను కొత్తగా డెవలప్ చేసిన కృత్రిమ యాంటీబాడీ టార్గెట్ చేస్తుందని ఐఐఎస్సీ ప్రొఫెసర్ కార్తీక్ సునగర్ తెలిపారు. బలమైన కోరలు వున్న వేర్వేరు పాములు రకరకాల విషాన్ని చిమ్ముతుంటాయని, అయితే ఆ విషాల్లోని ప్రోటీన్ భాగం కొంత వరకే ఒకరకంగా ఉంటుందని సునగర్ తెలిపారు.ప్రస్తుత పరిశోధకుల ప్రకారం మొత్తం 149 రకాల 3ఎఫ్‌టీఎక్స్ వేరియ ంట్లు ఉన్నాయి. అయితే కొత్తగా డెవలప్ చేసిన సింథటిక్ యాంటీబాడీ, వీటిల్లో 99 రకాల విషాలను నిర్వీర్యం చేయ గలదని పరిశోధకులు తెలిపారు. నాగుపాము విషంపై కూడా పరిశోధకులు పరీక్షలు చేశారు. ఈశాన్య భారతంలోని నాగు పాములు, సహారాలోని బ్లాక్ మాంబా పాము విషలను స్టడీ చేసినట్లు పరిశోధకులు చెప్పారు. అయితే సంప్రదాయకరమైన యాంటీబాడీల కన్నా.. ప్రస్తుతం అభివృద్ధి చేసిన సింథటిక్ యాంటీబాడీ దాదాపు 15 రెట్లు అధిక సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు శాస్త్రవేత్తులు గుర్తించారు.

# ఆలయ నిర్మాణానికి గుత్తా అమిత్ రెడ్డి రూ. 50వేల విరాళం



**నల్లగొండ, ఫిబ్రవరి 22 (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెట్లచెన్నారం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి రూ. 50వేల విరాళాన్ని అందజేశారు. గురువారం నల్లగొండలోని క్యాంప్ కార్యాలయంలో చెట్లచెన్నారం గ్రామస్తులకు గుత్తా అమిత్ రెడ్డి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పుల నర్సింహగౌడ్, నాగులవంచ వెంకటేశ్వర రావు, అయితగోని స్వామి గౌడ్, హరికృష్ణ, చిలకరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతు మరణానికి మోదీ ప్రభుత్వం బాధ్యత వహించాలి

**- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 22.(క్విక్ టుడే ) :** కనీస మద్దతు ధర చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసుల దాడిలో శుభ కరణ్ సింగ్ అనే రైతు మరణానికి బీజేపీ బాధ్యత వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులపై పోలీసుల దాడిని ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. రైతుల సమస్యలను పరిష్కరించలేని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దాడి చేసి రైతులను చంపడం దుర్మార్గ చర్య అని అన్నారు. ఫిబ్రవరి 21న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టిన రైతాంగం పై పంజాబ్, హర్యానా సరిహద్దు.ఖీ నౌరి. వద్దా రైతాంగం పై పోలీసు యంత్రాంగం జరిపిన పాశావిక దాడులలో మరణించిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి సంతానం సంతాపాన్ని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతంగంపై కాల్పులు జరిపి రైతులను పొట్టన పెట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పోలీసు కాల్పుల్లో మరణించిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి పోలీసు కాల్పుల్లో క్షేత్రగాత్రులైన రైతు కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులపై కాల్పులు జరిపిన పోలీసులను తక్షణమే గుర్తించి వారిని ఉద్యోగం నుండి తొలగించవలసిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని అన్నారు. రైతాంగానికి మద్దతుగా కార్మిక వర్గం కార్మిక కర్షక మైత్రితో కేంద్ర ప్రభుత్వం రైతులపై జరిపిన కాల్పులను నిరసిస్తూ ఫిబ్రవరి 23 బ్లాక్ డే నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపాలని నిర్ణయించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా కార్మికులకు నిరసనలు తెలియజేయాలని కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

# కరెంట్ కట్ చేస్తే... సస్పెన్షనే

ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. సచివాలయంలో గృహజ్యోతి, రూ.500కే సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీ సమాధాన మిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు. నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమచారం తమకు ఉందని సీఎం హెచ్చరించారు. ఎక్కడైనా అయిదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని చెప్పారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ూష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్తు అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల్లో పీక్ సీజన్ కు సరిపడేంత విద్యుత్తును అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

# గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క,సారలమ్మ

సారలమ్మను కనులారా దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే కన్నెపల్లికి భక్తజనం పోటెత్తింది. సారలమ్మను తోడ్కొని వచ్చే ప్రధాన వడ్డె (పూజారి) కాక సారయ్య సహా ఆయనను అనుసరించే ఇతర వడ్డెలు గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, మహారాష్ట్రలోని సిరోంచ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ, కోయ గిరిజనుల పూజా విన్యాసాలతో కన్నెపల్లి మార్మోగింది. పూజల తరువాత కన్నెపల్లి నుంచి 16 మంది ఆడబిడ్డలు సంప్రదాయం ప్రకారం డోలి విన్యాసాలతో తరలివచ్చి తల్లీబిడ్డలైన సమ్మక్క-సారలమ్మ కొలువుదీరే గద్దెలపై ముగ్గులు పెట్టి కంకవనానికి కంకణాలు కట్టారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద డోలి విన్యాసాలు, తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి పరిషత్, సారలమ్మ యువజన సంఘం బృందాల సారథ్యంలో కళా ప్రదర్శనలు కొనసాగాయి. అదే సమయంలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సహా ఇతర పూజారులు సారలమ్మ గుడిలో వారి ఆచార సంప్రదాయాలను ఆచరించారు. జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కన్నెపల్లి సారలమ్మ గుడి నుంచి మేడారంలోని గద్దెల వరకు తోడ్కొని బయల్దేరారు. కన్నెపల్లిలో ఇల్లిల్లూ తమ ఇంటి ఆడబిడ్డకు నీళ్లారగించి, చీరెసారె పెట్టి, కొబ్బరికాయలు కొడుతూ మంగళహారతులు పట్టారు. అక్కడినుంచి జంపన్న వాగుకు చేరుకోగా.. జంపన్న తన అక్క సారలమ్మ కాళ్లుకడిగి మేడారానికి సాగనంపారు. జంపన్నవాగు నుంచి బయల్దేరిన సారలమ్మ మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకోగా.. అక్కడ పగిడిద్దరాజు, గోవిందరాజుల వ్డడెలు ఘనస్వాగతం పలికారు. అక్కడ ముగ్గురు దేవతల ప్రతినిధులు వారి వారి సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క కూడా చేరుకోవడంతో ఇక ప్రధాన ఘట్టంలో చివరి అంకం కూడా ముగిసింది. సమ్మక్క గద్దెకు చేరిందన్న వార్తతో జాతర ప్రాంగణం నుంచి భక్తులు తండోపతండాలుగా పరుగులు తీశారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం అత్యంత నియమ నిష్ఠలతో పూజారులు అమ్మవార్లను గద్దెలపైకి చేర్చారు. కన్నెపల్లి నుంచి మేడారానికి దాదాపు మూడు కిలోమీటర్ల పొడవునా దారికి ఇరువైపులా జనం పోటెత్తారు. శివాలూగె శివసత్తుల పూనకాలతో జాతర మార్మోగింది. ఎదురుకోళ్లు సమర్పిస్తూ, ఒడిబియ్యం చల్లుతూ, కొబ్బరికాయలు కొడుతూ జనం సమ్మక్క,సారలమ్మకు నీరాజనం పలికారు.

(మొదటి పేజీ తరువాయి)

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

రూ.340కు చేరింది. 2023-24తో పోలిస్తే ఇది 8శాతం అధికం. ఈ సవరించిన ధర 2024 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం సహా పలు డిమాండ్లతో 'దిల్లీ చలో' ఆందోళనను తలపెట్టిన అన్నదాతలు ఈ నెల 13 నుంచి పంజాబ్-హరియాణా రాష్ట్రాల సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీల వద్ద వేల సంఖ్యలో గుమిగూడి ఉన్న సంగతి తెలిసిందే. వారు దిల్లీ దిశగా తమ నిరసనను ఉద్ధృతం చేసేందుకు యత్నించారు. ఇప్పటికే నాలుగు దఫాలుగా కేంద్రం, రైతుల సంఘాల మధ్య చర్చలు జరిగినప్పటికీ పురోగతి కన్పించలేదు. ఐదో రౌండ్ చర్చలకు రైతు నేతలను కేంద్రం ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర నిర్ణయం వెలువడింది. ఇదిలావుంటే రైతుల ఆందోళనలకు చర్చలు ఒక్కటే పరిష్కారమని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్ అన్నారు. వారు ఈ దేశానికి అన్నదాతలని.. వారితో చర్చించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని స్పష్టం చేశారు. యూపీఏ పాలనతో పోలిస్తే.. మోదీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే రైతులకు ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించామని చెప్పారు. కేంద్ర కేబినెట్ బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైంది. అనంతరం అనురాగ్ ఠాకుర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అన్నదాతల ఆందోళనతో దిల్లీ సరిహద్దు ఉద్రిక్తంగా మారిన తరుణంలో ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం.ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినప్పటికీ.. దేశీయంగా మాత్రం ఆ ప్రభావం రైతులపై లేకుండా చూశామని ఠాకుర్ తెలిపారు. ఎరువుల సబ్సిడీ కోసం ప్రభుత్వం రూ.3 లక్షల కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. నానో యూరియా తీసుకొచ్చామన్నారు. యూపీఏ పదేళ్ల పాలనలో గోధుమ, వరి, నూనె గింజల మద్దతు ధర కోసం రూ.5.50 లక్షల కోట్లు వెచ్చించిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం అందుకోసం రూ.18.39 లక్షల కోట్లు కేటాయించిందని చెప్పారు. పప్పు ధాన్యాల కోసం యూపీఏ రూ.1,936 కోట్లు ఇస్తే.. మోదీ సర్కార్ దాన్ని రూ.55,000 కోట్లకు పెంచిందని ఉదహరించారు. పంటల బీమా పథకం కింద రైతులకు రూ.1.54 లక్షల కోట్లు అందించినట్లు తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. పంటలకు కనీస మద్దతు ధర (ఓ÷ూఖ) సహా అన్ని అంశాలపై మరోసారి తమతో చర్చలకు రావాలని రైతులను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ఆహ్వానించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని వారికి విన్నవించారు.

## మేడారం జాతర ఆత్మగౌరవ ప్రతీక

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ సిఎం కెసిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి22:** తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాలచేత పూజలందుకుంటున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా మాజీముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలో సమ్మక్క, సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనాడు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్య పాలకుల ఏలుబడిలో అలజడులకు గురైన గోదావరీ లోయ పరీవాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని అన్నారు. రాష్ట్రం నలుమూలలనుంచి దేశవ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను కేసీఆర్ ప్రార్థించారు.

## పట్టాలపైకి మరో రెండు గ్యారెంటీలు

### కేబినేట్ సబ్‌కమిటీలో సిఎం రేవంత్ చర్చ

**హైదరాబాద్,ఫిబ్రవరి22:** ఆరు గ్యారంటీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు ముహూర్తం దాదాపు ఖరారైంది. ఈనెల 27 లేదా 29న ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విధివిధానాలపై కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సబ్సిడీ ఎలా అందించాలనే అంశంపై చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మరో రెండు హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. కేబినెట్ సబ్ కమిటీతో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి.. 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, రూ. 500కే సిలిండర్ పై విధివిధనాలపై సమీక్ష నిర్వహించారు. ఈ పథకాలను ఫిబ్రవరి 27 లేదా29న ప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ భేటీలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. వారంరోజుల్లో ఆరు గ్యారెంటీలలో మరో రెండిటిని అమలు చేస్తామని కొండగల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఫథకాల విధివిధినాలపై గురువారం రోజున కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు . కాగా ఇప్పటికే కాంగ్రెస్ మహిళలకు బస్సులో ఫ్రీ జర్నీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ లిమిట్ రూ.10 లక్షల పెంచి పథకాలను అమలు చేస్తోంది. గ్యాస్ ఏజెన్సీలతో చర్చలు జరపాలని సీఎం సూచించారు. గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు.'ప్రజాపాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి. లబ్దిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేవిధంగా అనువైన విధానాన్ని అనుసరించాలి. సబ్సిడీని ఖాతాకు బదిలీ చేయాలా? ఏజెన్సీలకు చెల్లించాలా? అనుమానాలు, అపోహలకు తావు లేకుండా గృహజ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని నిర్ణయించారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలి. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్లలోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలి. ప్రజాపాలన దరఖాస్తుల్లో రేషన్ కార్డు నంబరు, విద్యుత్ కనెక్షన్ నంబరు తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయినవారు ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలి. అలాగే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర పక్రియగా కొనసాగించాలని సీఎం ఆదేశించారు.

## ఐశ్వర్యారాయ్‌పై రాహుల్ వ్యాఖ్యల దుమారం

తీసుకొచ్చి చురకలంటించింది. ఇదే సమయంలో.. ప్రముఖ గాయని సోనా మహపాత్ర కూడా రాహుల్‌పై మండిపడింది. రాజకీయ లబ్ది కోసం పొలిటీషియన్స్ మహిళల్ని కించపరిచడం కరెక్ట్ కాదని సూచిస్తూ.. ఐశ్వర్యకు మద్దతు తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లో 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' సందర్భంగా.. రాహుల్ గాంధీ బీజేపీని టా÷-గ్గ÷ట్ చేసుకొని విమర్శలు గుప్పించారు. జనవరి 22వ తేదీన అయోధ్యలోని రామాలయంలో జరిగిన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి బాలీవుడ్ ప్రముఖులు, బిలియనీర్లను మాత్రమే బీజేపీ ఆహ్వానించిందని.. కానీ దేశంలో 73 శాతం జనాభా కలిగిన ఓబీసీ, దళిత లేదా గిరిజన వర్గాలకు చెందిన వారిని పిలవలేదని అన్నారు. ఈ ప్రాణప్రతిష్ఠ వేడుకలో ఓబీసీ వర్గానికి చెందిన వారు ఒక్కరు కూడా కనిపించలేదని.. అక్కడ అమితాబ్ బచ్చన్, ఐశ్వర్యరాయ్, ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారని పేర్కొన్నారు. తాను ఒక రైతుని గానీ, కార్మికుడిని గానీ, చిరు వ్యాపారిని గానీ ఆ కార్యక్రమంలో చూడలేదని చెప్పుకొచ్చారు. టెలివిజన్ ఛానెళ్లు కేవలం ఐశ్వర్యరాయ్ డ్యాన్సింగ్ వీడియోలే చూపిస్తాయని, పేద ప్రజల గురించి ఏమీ చూపించవని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు తీవ్ర దుమారం రేపాయి.రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ స్పందిస్తూ.. భారతీయుల నిరంతర తిరస్కరణలతో విసుగు చెందిన రాహుల్ గాంధీ, భారత్ గర్వించే ఐశ్వర్యను కించపరిచే స్థాయికి దిగజారారని ఒక ప్రకటనలో పేర్కొంది. ఇంతవరకూ ఒక్క విజయం సాధించని రాహుల్.. దేశానికి ఎంతో కీర్తిని తెచ్చిన ఐశ్వర్యపై దూషణలకు దిగారని ఆగ్రహం వ్యక్తం చేసింది.

కన్నడ ఆత్మగౌరవం గురించి మాట్లాడే సీఎం సిద్దరామయ్య.. సాటి కన్నడ వ్యక్తిపై రాహుల్ చేసిన అవమానకర వ్యాఖ్యల్ని ఖండిస్తారా? లేక సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం మౌనంగా ఉంటారా? అని ప్రశ్నించింది. ఇక సింగర్ సోనా మహపాత్ర కూడా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజకీయ లబ్ది కోసం పొలిటిషియన్లు మహిళలపై ఇలాంటి కించపరిచే వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# ఈ ఏడాది ఉద్యోగుల జీతాల పెరుగుదల తక్కువే..

**న్యూఢిల్లీ:** దేశంలో ఈ ఏడాది ఉద్యోగుల జీతాల వార్షిక పెరుగుదల ఏక అంకెకే పరిమితం కానుంది. అంతేకాకుండా గత ఏడాది కంటే వేతనాల పెంపును కంపెనీలు స్వల్పంగా తగ్గించనున్నాయి. 2023లో 9.7 శాతం ఇంక్రిమెంటల్ సేలరీ అందుకున్న ఉద్యోగులకు 2024లో సగటు పెంపు 9.5 శాతం ఉంటుందని గ్లోబల్ ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీ అయాన్ వెల్లడించింది.కొవిడ్ పాండమిక్ తర్వాత 2022లో భారీ ఇంక్రిమెంట్లు ఉద్యోగులకు లభించినప్పటికీ, 2023-24 సంవత్సరానికి దాదాపు 45 పరిశ్రమల్లో 1,414 కంపెనీల టర్నోవర్, వేతనాల పెంపుపై అయాన్ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేను విశ్లేషించిన అయాన్.. భారత్‌లో వేతన పెంపుదల హై సింగిల్ డిజిట్ వద్ద స్థిరపడినట్టు పేర్కొంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నడుమ ప్రధాన ఆర్థిక వ్యవస్థలన్నింటిలోకి ఇండియాలో వేతనాల పెంపు అధికంగా ఉన్నదని తెలిపింది.జీతాల పెంపులో భారత్ తర్వాతి స్థానాల్లో బంగ్లాదేశ్ (7.3 శాతం), ఇండోనేషియా (6.5 శాతం) లు నిలిచాయి. ఉద్యోగుల వలసలు తగ్గాయని, 2022లో అత్యధికస్థాయిలో 21.4 శాతం మేర ఉన్న వలసల రేటు 2023లో 18.7 శాతానికి తగ్గిందని, దీంతో జాబ్ మార్కెట్ కాంపిటీటివ్‌గా మారిందని అయాన్ సర్వే పేర్కొంది. వలసల రేటు తగ్గడంతో ఉద్యోగుల సామర్థ్యాన్ని, ఉత్పాదకతను పెంచుకోవడంపై కంపెనీలు దృష్టి నిలిపాయన్నది.2023లో కంపెనీలు సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొని, హై సింగిల్ డిజిట్‌లో వేతనాల్ని పెంచగలిగాయని అయాన్ తెలిపింది. గ్లోబల్ సెంటిమెంట్ అంతంతమాత్రంగా ఉన్న తరుణంలో మౌలిక వసతులు, తయారీ వంటి రంగాలు మంచి వృద్ధిని



కనపరుస్తున్నాయని, ఆయా రంగాల్లో అధిక పెట్టుబడులు జరుగుతాయని అయాన్ టాలెంట్ సొల్యూషన్స్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ రూపాంక్ చౌదరి చెప్పారు.

# దేశంవైపు విదేశీ సంస్థల చూపు.. జీసీసీలకు అడ్డా భారత్

**న్యూఢిల్లీ :** దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ)ను ఏర్పాటు చేసేందుకు విదేశీ సంస్థలు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరుస్తున్నాయి. భారత్‌లో నిర్మాణ రంగ వ్యయాలు తక్కువగా, నైపుణ్యం-ప్రతిభ కలిగిన ఉద్యోగుల లభ్యత ఎక్కు వగా ఉండటం వల్లే ఆయా దేశాల్లోని కంపెనీలు తమ జీసీసీల కోసం ఇటువైపు చూస్తున్నాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కనస్లెటెంట్ కొల్లీర్స్ ఇండియా అంటున్నది. 'భారత్‌లో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు-నూతన విశ్వాసం' పేరుతో బుధవారం ఓ నివేదికను కొల్లీర్స్ ఇండియా విడుదల చేసింది.5 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌వచ్చే ఆర్థిక సంవత్సరం (20 24-25) 4.5 నుంచి 5 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను విదేశీ కంపెనీలు లీజుకు తీసుకోవచ్చని కొల్లీర్స్ అంచనా వేస్తున్నది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో ఏ గ్రేడ్ కార్యాలయ స్థలాలకు డిమాండ్ మరింతగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అలాగే 2022-23లో దేశంలోని 6 ప్రధాన నగరాల్లో 3.95 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లీజుకు పోయిందని గుర్తుచేసింది.నిజానికి దేశీయ ఆఫీస్ స్పేస్ డిమాండ్‌లో 40 శాతం జీసీసీ కంపెనీలదేనని కొల్లీర్స్ పేర్కొన్నది. కాగా,



దేశంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ జీసీసీల ఏర్పాటును విదేశీ బహుళజాతి సంస్థలు పరిశీలిస్తున్నాయని చెప్తున్నది. అయితే ఇంకా వెంటాడుతున్న కరోనా భయాలు, అంతర్జాతీయ ఆందోళనకర పరిస్థితుల మధ్య కంపెనీలు జీసీసీల ఏర్పాటు విషయంలో వేచిచూసే ధోరణినే అవలంభిస్తున్నట్టు కొల్లీర్స్ తెలిపింది.హైదరాబాద్‌దే హవాదేశంలో జీసీసీలను ఏర్పాటు చేయాలని భావించిన విదేశీ కంపెనీలు.. హైదరాబాద్‌కే పెద్ద పీట వేశాయి. ఈ క్రమంలోనే బెంగళూరు తర్వాత హైదరాబాదే ఎక్కువ జీసీసీలను అందిపుచ్చుకున్నది. కేసీఆర్ ప్రభుత్వం నుంచి కూడా ఈ మేరకు కావాల్సిన సహకారం అందడంతో జీసీసీల హబ్‌గా హైదరాబాద్ నిలిచింది. ముఖ్యంగా నాటి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చొరవ కలిసొచ్చింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ, ముంబై, చెన్నై, అహ్మదాబాద్, పుణె నగరాలను దాటి హైదరాబాద్ నగరం దూసుకెళ్లినట్టు గత ఏడాది డిసెంబర్‌లో విడుదల చేసిన నాస్కామ్ నివేదిక చెప్తున్నది.2020 నుంచి దేశంలోని టాప్-6 నగరాల్లో దాదాపు 7.2 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్న జీసీసీ సంస్థలు. మొత్తం ఆఫీస్ స్పేస్ డిమాండ్‌లో ఇది 39 శాతానికి సమానం.జీసీసీల కోసం దేశీయంగా కార్యాలయ స్థలాలను లీజుకు తీసుకుంటున్న విదేశీ సంస్థల్లో అమెరికాకు చెందినవే 71 శాతం. వీటిలో ప్రధానంగా టెక్నాలజీ, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాలకు చెందినవి ఉన్నాయి. ఆ తర్వాత యూరోపియన్ యూనియన్‌కు చెందిన బహుళజాతి జీసీసీ కంపెనీలున్నాయి.గత కొన్నేండ్లుగా భారత్‌లో రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్/ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు ముందుకొస్తున్న జపాన్, దక్షిణ కొరియా సంస్థలు.

# బైజూ'స్ ఫౌండర్ రవీంద్రన్‌కు ఈడీ 'లుక్‌ఔట్' నోటీసులు..

## కారణమిదే..!

**హైదరాబాద్ :** ప్రముఖ ఎడ్ టెక్ స్టార్టప్ సంస్థ బైజూ'స్ వ్యవస్థాపకుడు-సీఈఓ బైజూ రవీంద్రన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) లుక్‌ఔట్ నోటీసు జారీ చేసింది. ఆయన విదేశీ ప్రయాణానికి వెళితే ముందస్తుగా తమకు సమాచారం ఇవ్వాలని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ (బీఓఐ)ని కోరిందని ఓ ఆంగ్ల దిన పత్రిక వార్తాకథనం ప్రచురించింది.

బైజూ రవీంద్రన్ దేశం విడిచి వెళ్లకుండా నివారించేందుకు (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అధికారులు ఈ లుక్‌ఔట్ నోట ీసులు జారీ చేసినట్లు తెలుస్తున్నది. బెంగళూరులోని బైజూ'స్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహి ంచింది ఈడీ. రూ.9,362 కోట్ల లావాదేవీల విషయంలో విదేశీ మారక ద్రవ్య యాజమాన్య చట్ట ం (ఫెమా) నిబంధనలను ఉల్లంఘించినట్లు బైజూ'స్ మీద ఆరోపణలు ఉన్నాయి.ఆర్థిక సమ స్యలు ఎదుర్కొంటున్న బైజూ'స్.. మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏడాదిలోనే రూ.1,82,600 కోట్ల నుంచి రూ.16,600 కోట్లకు పడిపోయినట్లు పలు బ్రోకరేజీ సంస్థలు అంచనా వేశారు. నగదు లభ్యత సమస్యలతో కొన్ని నెలలుగా ఉద్యోగులకు కంపెనీ యాజమాన్యం సకాలంలో వేతనాలు చెల్లించలేక పోతున్నది.మరోవైపు రవీంద్రన్‌ను తొలగించడానికి కొందరు ఇన్వెస్టర్లు.. అసా ధారణ స్థాయి బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కొత్త బోర్డు ఏర్పాటు కోసం ఈ నెల 23న ఈ బోర్డు




సమావేశం నిర్వహించాలని బైజూ'స్ యాజమాన్యాన్ని కోరారు. దీన్ని సవాల్ చేస్తూ కర్ణాటక హైకోర్టులో బైజూ'స్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై బుధవారం విచారణ జరిపిన కర్ణాటక హైకోర్టు.. బైజూ'స్ అసాధారణ బోర్డు సమావేశానికి అనుమతించినా.. తదుపరి విచారణ వరకు బోర్డు నిర్ణయాలను అమలు చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది. బైజూ'స్ లో ప్రోసస్, పీక్ ఎక్స్ వీ, సోఫినా, జనరల్ అట్లాంటిక్, లైట్ స్పీడ్ సంస్థలు ఇన్వెస్టర్లుగా ఉన్నాయి.

# మధుమేహులు ఈ పండ్లు తీసుకుంటే ఆరోగ్యానికి మేలు

**హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని మధుమేహం బాధిస్తోంది. అనారోగ్యకర జీవనశైలి, వంశపారంపర్యంగా ఇలా కారణమేదైనా మధుమేహం ఎందరినో వెంటాడుతోంది. మధుమేహం బారినపడితే దీన్ని రివర్స్ చేయలేకున్నా సరైన నిర్ణయాలు, ఆరోగ్యం, వ్యాయామం ద్వారా అదుపులో ఉంచుకోవచ్చు. మధుమేహ నియంత్రణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు చెబుతుంటారు.మన ఆహారంలో ఏం చేర్చుకోవాలి,

వేటికి దూరంగా ఉండాలనే దానిపై మధుమేహులకు పూర్తి అవగాహన ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రతిరోజూ ఓ యాపిల్ తింటే వైద్యుడికి దూరంగా ఉండవచ్చనే నానుడి మధుమేహం విషయంలోనూ సరైనదే అంటారు వైద్య నిపుణులు. యాపిల్‌లో ఫైబర్ అధికంగా ఉండటంతో ఇది మధుమేహంతో బాధపడేవారికి మేలు చేస్తుంది. యాపిల్ తీసుకోవడంతో శరీరంలో తక్షణమే బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగవు.

అయితే మితంగా తీసుకుంటే దీని సత్ఫలితాలు పొందవచ్చు. ఇక యాపిల్‌తో పాటు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన జామ పండ్లను తీసుకోవచ్చు. తొక్క తీసి జామ పండ్లను తీసుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. యాపిల్, జామతో పాటు మధుమేహులు ఆరెంజ్, కివీ పండ్లను తీసుకోవచ్చు. మరోవైపు మధుమేహంతో బాధపడేవారు మామిడి, లిచి, ద్రాక్ష, అరటి పండ్లకు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.





# ఇకపై ప్రామాణికంగా కేవైసీ.. అన్ని బ్యాంక్‌లూ ఒకేరీతిలో కస్టమర్ల వెరిఫికేషన్: ఎఫ్ఎస్‌డీసీ




**న్యూఢిల్లీ :** ఆన్‌లైన్ అప్లికేషన్లపై జరుగుతున్న చట్టవిరుద్ధ రుణ వితరణను నిరోధి ంచేక్ర మంలో ఫైనాన్షియల్ రంగం అంతటా కస్టమర్ల వెరిఫికేషన్ ఒకే విధానంలో జరగాలని కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ పరిధిలోని ఫైనాన్షి యల్ స్టెబిలిటీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎఫ్ఎస్‌డీసీ) ప్రతిపాదన చేసింది. దేశంలోని ఫైనాన్షి యల్ రెగ్యులేటింగ్ సంస్థలన్నింటికీ నేతృత్వం వహించే ఎఫ్ఎస్‌డీసీ బుధవారం తన ప్రతిపాదనను వెల్లడించింది.అయితే ఈ ప్రతిపాదన ఎప్పటినుంచి అమలయ్యేదీ స్పష్టం చేయలేదు. నో యువర్ కస్టమర్ (కేవైసీ) ప్రస్తుత నిబంధనల్ని సమావేశంలో చర్చించి, వీటిని ప్రామాణీకరించాలని నిర్ణయించినట్టు ఎఫ్ఎస్‌డీసీ తెలిపింది. బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు తదితర వివిధ ఆర్థిక సంస్థలు ప్రస్తుతం తమ ఖాతాదారులను వెరిఫై చేయడానికి వేరువేరు మార్గాలను అనుసరిస్తున్నాయి.ఈ ప్రక్రియను ప్రామాణీకరిస్తే ఫైనాన్షియల్ రంగం అంతటా కేవైసీ రికార్డులు పరస్పరం ఉపయోగించుకోవడం వీలుపడుతుందని కౌన్సిల్ వివరించింది. చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ లెండింగ్ యాప్స్‌తో కలిగే దుష్పరిణామాల్ని నిరోధించడానికి తగిన చర్యల్ని సమావేశంలో చర్చించినట్టు ఎఫ్ఎస్‌డీసీ ప్రకటన తెలిపింది. కొవిడ్ పాండమిక్ సమయంలో ప్రాచుర్యం పొందిన ఈ యాప్స్ అధిక వడ్డీలు విధిస్తూ, అనైతిక రికవరీ ప్రక్రియలతో వేధింపులకు పాల్పడుతున్నాయి.

# కొత్తగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో టెక్నికల్ కమిటీని

## నియమించాలి : మంత్రి ఆదేశం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించేందుకు టెక్నికల్ కమిటీని నియమించాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత ఉన్నతా ధికారులను ఆదేశించారు. గురువారం తెలం గాణ సచివాలయంలోని తన కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వరంగల్, హైదరాబాద్ లోని అల్వాల్, ఎల్బీనగర్, సనత్ నగర్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ల నిర్మాణ పనుల పురోగతి తో పాటు ఎర్రమంజిల్ లోని నిమ్స్‌హాస్పిటల్‌లో 2వేల బెడ్స్ సామర్థ్యం తో నిర్మిస్తున్న విస్తరణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకు రావాలని సూచి ంచారు.వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ నగరానికి మెరుగైన వైద్య సేవల కోసం వచ్చే రోగులకు అంధించే చికిత్సలపై టెక్నికల్ కమిటీని నియమించాలని ఆదేశించారు. టెక్నికల్ కమిటీ సూచించిన విధంగా ఆయా ఆస్పత్రులలో స్పెషాలిటీ సేవలను, చికిత్సలు అందించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా చోగ్తు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు ఆర్ అండ్ బీ, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# భారీగా తరలివచ్చిన భక్తులు..

## వనదేవతల దర్శనానికి సమయం ఎంతంటే ?



**ములుగు :** మేడారం సమక్క సారలమ్మ మహా జాతర కీలక ఘట్టానికి చేరింది. తల్లుల దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఎటు చూసిన జనంతో మేడారం పరిసరాలు కిక్కిరిసిపో యాయి. కాగా, మేడారంలో భక్తుల దర్శనానికి మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతున్నది.మేడారం మహా జాతర సందర్భంగా గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో సర్వ దర్శనానికి మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతున్నది.

అలాగే వీఐపీ, వీవీ ఐపీ, దర్శనానికి సైతం గంట నుంచి రెండు గంటల సమయం పడుతున్నది. భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి ఒపికగా క్యూలైన్‌లో నిలబడి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# రైతు మృతిపై జ్యుడీషియల్ విచారణ జరపాలి..

# హైకోర్టులో పిటిషన్..!



**హైదరాబాద్ :** పంజాబ్ ఖనౌరీ సరిహద్దులో కాల్పుల్లో రైతు శుభకరణ్‌సింగ్ మృతికి సంబం ధించిన ఘటనపై హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో న్యాయ విచా రణ జరిపించాలని డిమాండ్ చేస్తూ హై కోర్టులో పిటిషన్ దాఖలైంది. పిటి షన్‌ను తాత్కాలిక ప్రధాన నా ్యయమూర్తి ధర్మాసనం విచారణ జరిపించాలని కోరారు. రైతుల ఉద్యమానికి సంబంధించి ఇప్పటికే హైకోర్టులో రెండు పిటిషన్లు విచారణలో ఉన్నాయి. తాజాగా రైతు మృతిపై కేసు నమోదైంది. ఈ నెల 29న పిటిషన్‌ను విచారణకు రానున్నది. న్యాయవాది హరీందర్ సింగ్ ఇషార్ కోర్టులో పిటిషన్ వేశారు. ఖనౌరీ సరిహద్దుల్లో బుల్లెట్ గాయంతో రైతు మృతి చెందాడని ఆయన ఆరోపించారు.ఇది చాలా తీవ్రమైన విషయమని.. దీనిపై హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారించాలని కోరారు. ఇదిలా ఉండగా.. పంజాబ్, హర్యానాకు చెందిన రైతులు పంటలకు మద్దతు ధరతో పాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మళ్లీ నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా.. పోలీసులు వారిని పంజాబ్, హర్యానా బార్డర్‌లో అడ్డుకున్నారు. ఆయా ఈ క్రమంలో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య ఘర్షణ పంజాబ్, హరియాణా సరిహద్దులోని ఖనౌరీ వద్ద హింస చెలరేగింది. ఈ ఘటనలో 21 ఏళ్ల యువ రైతు శుభ కరణ్ సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. తలకి బులెట్ తగలడంతో మృతి చెందాడు. మరో ఇద్దరికి గాలయ్యాయి. దీనికి కారణం పోలీసులేనని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# 1987లో పులిని చంపా..

## మెడలో ఉంది దాని దంతమే: ఎమ్మెల్యే వీడియో వైరల్



**ముంబై:** శివసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ 1987లో పులిని షికారీ చేసినట్లు చెప్పారు. మహారాష్ట్ర సీఎం ఏకనాథ్ షిండే వర్గానికి చెందిన ఆ ఎమ్మెల్యే.. 37 ఏళ్ల క్రితం వేటకు వెళ్లి పులిని హతమార్చినట్లు వెల్లడించారు. ఆ పులికి చెందిన దంతాన్నే తన మెడలో ధరించినట్లు ఆయన తెలిపారు. విదర్భ ప్రాంతంలో ఉన్న బుల్దానా నియోజకవర్గానికి చెందిన ఆ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదం అవుతున్నాయి. దానికి సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.మెడలో ఉన్న పులి భాగం ఏంటని ఓ వ్యక్తి అడగ్గా.. ఆ ఎమ్మెల్యే దాని గురించి వివరించారు. ఇది పులి పన్ను అని, 1987లో ఓ పులిని వేటాడానని, దాని దంతాన్ని తీసినట్లు ఎమ్మెల్యే గైక్వాడ్ తెలిపారు. సోమవారం శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. అయితే ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన ప్రత్యర్థి శివసేన వర్గం ఆ వీడియోను సామ్నా ఆన్‌లైన్ ఎడిషన్‌లో పోస్టు చేశారు. దేశంలో పులులు వేటాడడం చట్టరీత్యా నేరం. 1987 కన్నా ముందు నుంచి ఆ చట్టం అమలులో ఉన్నది. ఎమ్మెల్యే గైక్వాడ్‌పై చర్యలు తీసుకోవాలని ఉద్ధవ్ వర్గం డిమాండ్ చేస్తోంది.

# మంచిరోజు చూసుకుని ఏ పార్టీలో చేరేది చెప్తా : వైసీపీ ఎంపీ కృష్ణ దేవరాయలు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ స్థబ్ధుగా ఉన్న నాయకులు మంచి ముహూర్తం చూసుకుని అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పార్టీలు వీడిన నాయకులు ఏ పార్టీలో చేరితే భవిష్యత్ బంగారు బాట పడుతుందని అడిగి జోస్యం చెప్పించు కుంటు న్నారు .గుంటూరు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు కృష్ణ దేవరాయలు 2019లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప టీడీపీ ప్రత్యర్థి రావుపాటి సాంబశివరావుపై గెలుపొందారు. 2024 అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో వైసీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌అభ్యర్థుల మార్పుపై మూడు నెలలుగా కసరత్తులు చేస్తున్నారు. దీంట్లో భాగంగా వచ్చే ఎన్నికల్లో ఆయనకు టికెట్‌పై స్పష్టత రాకపోవడంతో వైసీపీ కి రాజీనామా చేశారు.ఇటీవల నరసరావుపేట ఎంపీ స్థానానికి నెల్లూరు జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఇన్‌చార్జ్‌గా నియమించారు. దాదాపు రాబోయే ఎన్నికల్లో అనిల్ కుమార్ పేరు ఖరారు కావడంతో ఇక ఏదో ఒక పార్టీలో చేరాలని, మంచి ముహూర్తం చూసుకుని ఏ పార్టీలో చేరుతాననే విషయాన్ని వెల్లడిస్తానని కృష్ణ దేవారాయ వెల్లడించారు.వైసీపీలోకి వెనక్కు వచ్చే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. తాను విశ్వాస ఘాతానికి పాల్పడ్డానని కామెంట్లు చేసే వాళ్ళు మనస్ఫూర్తిగా మాట్లాడుతున్నారో లేక వేరే వాళ్ళ స్క్రిప్ట్ లు చదువుతున్నారో తేల్చుకోవాలని అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి మళ్లీ తానే పోటీ చేస్తానని వెల్లడించారు.

# పవన్ కల్యాణ్‌వి దిగజారుడు రాజకీయాలు : మంత్రి అంబటి



**అమరావతి :** జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఏపీలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని ఏపీ మంత్రి అంబటి రాంబాబు దుయ్యబ ట్టారు. ఒక పార్టీతో పొత్తు పెట్టుకుని మరో పార్టీతో రాజకీయం చేస్తున్నాడని ఆరోపి ంచా రు. పవన్ చంద్రబాబు టీడీపీ, జనసేన నాయకులను నమ్మొద్దని ఆ పార్టీ కార్యకర్తలకు సూచించారు.పవన్ మాటలు చిత్రంగా, ఆశ్చర్యకరంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. ఓట్లు కొనుక్కోకూడదని చెగువేరాలాగా కాకమ్మ కథలు చెబుతున్నాడని ఆరోపించారు. బుధవారం కుప్పంలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేసిన వ్యాఖ్యలపై అంబటి విమర్శలు గుప్పించారు.రాజ్యసభలో టీడీపీ సభ్యత్వం లేకుండా పోయింది.

ఇక చంద్రబాబుకు రెస్ట్ తీసుకోమని చెబుతున్న విషయం వెనుక కుప్పంలో కుర్చీ కూడా మడత పెట్టేశారని అర్థమ వుతుందని వెల్లడించారు. చంద్రబాబు, లోకేష్‌కు రెస్ట్ ఇచ్చి ఎన్టీఆర్ కుమార్తె కుప్పంలో పోటీ చేసినా కుప్పంలో ఓడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని అన్నారు.

# సుప్రీంకోర్టులో హెూలిస్టిక్ వెల్‌నెస్ సెంటర్‌ను

## ప్రారంభించిన సీజేఐ జస్టిస్ చంద్రచూడ్



**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆయుష్ హెూలిస్టిక్ వెల్‌నెస్ సెంటర్‌ను సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్షణం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. తాను సీజేగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నానన్నారు. తాను ఆయుర్వేదం, సంపూర్ణ జీవనశైలిని సమర్థించానన్నారు. సుప్రీంకోర్టులో 2వేల మందికిపైగా ఉద్యోగులు ఉన్నారని.. న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులే కుండా సిబ్బంది జీవన విధానాన్ని సైతం పరిశీలించాలన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌కాల్ చేసిన సంఘటనను సీజేఐ ఈ సందర్భంగా వెల్లడించారు. కరోనా సమయంలో తన పరిస్థితి ఘోరంగా ఉందని.. ఆ సమయంలో ప్రధాని మోదీ ఫోన్ చేసి అంతా సర్దుకుంటుందని తెలిపారన్నారు. ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకొని ఆయుష్ వైద్యుడు, ఆయుష్ కార్యదర్శితో మాట్లాడేలా ఏర్పాట్లు చేస్తానని..

మందులు ఇస్తారని ప్రధాని చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కొవిడ్ సమయంలో ఆయుష్ మెడిసిన్ తీసుకున్నానని తెలిపారు.అల్లోపతి మెడిసిన్స్ తీసుకోలేదనన్నారు. ఉద్యోగులు, కుటుంబాల గురించి తాను ఆందోళన చెందుతున్నానన్నారు. వారికి న్యాయమూర్తులతో సమానంగా సౌకర్యాలు లేవన్నారు. న్యాయమూర్తులు, కుటుంబ సభ్యులు, ఉద్యోగులంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తాను యోగా చేస్తానని.. ఐదునెలలుగా వీగన్ డైట్‌ను ఫాలో అవుతున్నానన్నారు. ఇకపై అదే కొనసాగిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయుష్ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో పాటు వైద్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్..

## 535 పాయింట్లు జంప్..!



**న్యూఢిల్లీ :** దేశీయ బెంచ్ మార్క్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి. పొద్దంతా ఒడిదుడుకులను ఎదు ర్కొన్నాయి. చివరి గంటలో కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో లాభాల్లోకి దూసు కెళ్లాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే మార్కె ట్లు లాభాల్లో మొదలయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 72,677.51 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది.ఆ తర్వాత కొద్దిసేపటికి నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో ఒక దశలో 72,0 81.36 పాయింట కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఆ తర్వాత 73,2 56.39 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 535.15 పాయింట్ల లాభంతో 73,1 58.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 162.50 పాయింట్లు పెరిగి.. 22,2 17.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,591 షేర్లు పురోగ మించగా.. 1,685 షేర్లు క్షీణించాయి. మరో 77 షేర్లు మాత్రం మారలేదు.నిఫ్టీలో బజాజ్ ఆటో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐషర్ మోటార్స్, ఐటీసీ, కోల్ ఇండియా టాప్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బీపీ సీఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హీరో మోటోకార్ప్ లూజర్స్‌గా నిలిచాయి. రంగాల వారీగా ఆటో, క్యాపిటల్ గూడ్స్, మెటల్, పవర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్, టెలికాం ఒక్కోశాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి. అయితే, బ్యాంక్ ఇండెక్స్ స్వల్పంగా తగ్గింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం లాభపడ్డాయి.

# ఒక్క ఏడాదిలోనే ఆ నాలుగు కంపెనీల్లో

## 67,000కుపైగా కొలువుల కోత




**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా టెక్ కంపెనీలు భారీ లేఆఫ్స్ ప్రకటిస్తుండటంతో 2024 ఏడాది ఆరం భంలోనే టెకీల్లో గుబులు రేప తోంది.ఆర్థిక మందగమనం కొనసాగు తుండటం, పలు కంపెనీలు వ్యయ నియంత్రణ చర్యలు చేపడుతుండటంతో ఈ ఏడాది నియామకాల ప్రక్రియ మందగించింది. మరోవైపు క్యాంపస్ నియామకాలకూ పలు కంపెనీలు మొగ్గుచూపడం లేదు.ట్విట్టర్ మొదలుకుని, మెటా నుంచి గూగుల్ వరకూ, అమెజాన్, మైక్రోసాఫ్ట్ సహా పలు కంపెనీల్లో ఉద్యోగాలు కోల్పోయిన టెకీలు తమ అనుభవాలను లింక్డిన్‌లో షేర్ చేస్తున్నారు. ఇక గడిచిన ఏడాదిలో నాలుగు ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో, టెక్ మహీంద్ర ఏకంగా 67.000కుపైగా ఉద్యోగులపై వేటు వేశాయని తాజా నివేదిక వెల్లడించింది.ఇన్ఫోసిస్ 24,182 మంది ఉద్యోగులను తొలగించగా, విప్రో 21,875 మందిని, టీసీఎస్ 10,818 మందిని, టెక్ మహీంద్ర 10,669 మంది ఉద్యోగులను సాగనంపాయి. లేఆఫ్స్‌కు తోడు నియామకాలను కూడా ఐటీ కంపెనీలు పెద్దగా చేపట్టలేదని నౌక్రీ.కాం వివరాల ఆధారంగా వెల్లడైంది. హైరింగ్ మందగించడంతో పాటు గత ఏడాది విప్రో ఫ్రెషర్స్ జాబ్ ఆఫర్స్‌ను ఏకంగా 50 శాతం కుదించింది. ఫ్రెషర్స్‌కు గత ఏడాది విప్రో రూ. 6.5 లక్షల వేతన ప్యాకేజ్ ఆఫర్ చేయగా ఆపై స్థూల ఆర్థిక వాతావరణం సాకుగా చూపుతూ ఫ్రెషర్స్ వేతన ప్యాకేజ్‌లను సవరించడం కలకలం రేపింది.


# ఉద్యోగులు టైమ్‌కొస్తే చాలదు..

## పని చేయాల్సిందేనంటున్న కంపెనీలు!



**న్యూఢిల్లీ :** టైమ్‌కొస్తే చాలదు.. పని చేయాలని కంపెనీలు అంటున్నాయి. ఉత్పాదకత మదింపు కోసం సమయ పాలన కంటే నాణ్యమైన పనే ముఖ్యమని దేశంలోని మెజారిటీ సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. సంప్రదాయ కాలం ఆధారిత కొలమానాల కన్నా ఉద్యోగుల నుంచి మెరుగైన పనిని రాబట్టుకోవడానికి రివార్డులు, గుర్తింపులు చాలా అవసరమని స్పష్టం చేస్తున్నాయి. ఉద్యోగాలు, నిపుణుల నెట్‌వర్కింగ్ వేదిక అప్నా.కో నిర్వహించిన ఓ తాజా అధ్యయనంలో 10 సంస్థల్లో 7 ఇదే మాట చెప్తున్నాయిమరి. నాణ్యమైన పని, టార్గెట్లు, ప్రాజెక్టు పూర్తయిన విధానం వంటివి ఉద్యోగుల సామర్థ్యానికి గీటురాళ్లు అని 77 శాతం సంస్థల యాజమాన్యాలు పేర్కొన్నాయి.మొత్తానికి కార్యాలయాలకు లేదా పని స్థలాలకు నిర్దేశించిన సమయానికి వచ్చి పని చేయకపోతే ఏం లాభం అన్న రీతిలో ఈ సర్వేలో ఫలితం వెలువడింది. ఇకపోతే పది సంస్థల్లో ఐదు కంపెనీలు.. పని గంటల్లో శిక్షణ, అభివృద్ధి, రెగ్యులర్ ఫీడ్‌బ్యాక్‌కు ప్రాధాన్యాన్ని ఇస్తున్నాయి. ఈ సర్వేలో 5వేలకుపైగా సంస్థలు పాల్గొన్నాయి. 'రోజూ సమయానికి పంచ్ కొట్టాలి, విరామం తీసుకోకుండా.. సెలవులు పెట్టకుండా పనిచేయాలని ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్న కంపెనీలతోపాటు ఇందుకు భిన్నంగా ప్రభావవంతమైన పని సంస్కృతిని పెంపొందించడానికి కంపెనీలు అనుసరిస్తున్న వ్యూహాలపైనా మా సర్వేలో దృష్టి పెట్టాం' అని ఈ సందర్భంగా అప్నా.కో వ్యవస్థాపక సీఈవో నిర్మిత్ పరీఖ్ తెలిపారు.

# గూగుల్ ప్లే స్టోర్‌కు పోటీగా ఫోన్‌పే ఇండస్ యాప్‌స్టోర్




**న్యూఢిల్లీ :** దేశీయ వినియోగదారుల కోసం బుధవారం ఓ కొత్త మొ బైల్ అప్లికే షన్ (మొ బైల్ యాప్) స్టోర్‌ను పరిచ యం చేసింది ఫోన్‌పే. గూగుల్ ప్లే స్టోర్‌కు పోటీగా వచ్చిన ఈ ఆండ్రాయిడ్ ఆధారిత స్టో ర్‌ను ఇండస్ యాప్‌స్టోర్‌గా పిలుస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా భారత్ ఉన్నది.ఈ క్రమంలోనే పెరుగుతున్న మొబైల్ వినియోగాన్ని అందిపుచ్చుకుని సంస్థాగతంగా మరింత వృద్ధి చెందాలన్న ఆలోచనతో ఇండస్ యాప్‌స్టోర్‌ను ఫోన్‌పే తెచ్చింది. దీన్ని భారతీయ డిజిటల్ ప్రయాణంలో ఓ గొప్ప మార్పుగా ఫోన్‌పే అభివర్ణిస్తున్నది. ఈ కొత్త యాప్‌ను వినియోగదారులు సమర్థవంతంగా వాడుకునేలా ఓ షార్ట్-వీడియోను సైతం ఫోన్‌పే..

ఈ యాప్‌స్టోర్‌లో అందుబాటులోకి తీసుకు రావడం విశేషం.మరోవైపు ఈ యాప్‌స్టోర్ వినియోగాన్ని పెంచేలా ఆయా స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలతోనూ భాగస్వామ్యానికి ఫోన్‌పే ప్రయత్నిస్తున్నది. ఇక ప్రత్యేకంగా భారతీయ మొబైల్ ఫోన్ బ్రాండ్‌ను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ సందర్భంగా తెలిపారు.ఇండస్ యాప్ స్టోర్‌లో 45 విభాగాల్లో 2 లక్షలకుపైగా మొబైల్ యాప్‌లు, గేమ్‌లు.12 భారతీయ భాషల్లో సులభంగా గుర్తించే సౌలభ్యం.ఏడాదిపాటు డెవలపర్లు ఈ యాప్‌స్టోర్‌లో నమోదు చేసే తమ యాప్‌లకు చార్జీలను చెల్లించనక్కర్లేదు. వచ్చే ఏడాది ఏప్రిల్ 1దాకా ఇది వర్తిస్తుంది.తమ వీలుకు తగ్గట్టు ఏ థర్డ్-పార్టీ పేమెంట్ గేట్‌వేనైనా డెవలపర్లు వాడుకోవచ్చు.

# మా బ్రతుకులు దుర్భరమైనవి

## మేడారం జాతరలో ఆర్టిసి బస్ డ్రైవర్ అవస్థలు



**వరంగల్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ మేడారం జాతర. కుటుంబ సమేతంగా తమ ముక్కులు అర్పించడానికి కోరిన కోరికలు ఆ తల్లి తీర్చాలని పిల్లా పాపలు చల్లగా ఉండాలని, అమ్మవారి ఆశీస్సుల కోసం లక్షలాది భక్తులు తరలి వెళుతున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము భక్తుల సౌకర్యార్థం సుమారు 6000 బస్సులు, 9,000 డ్రైవర్లను కేటాయించినప్పటికీ బస్సులు సరిపోక కిక్కిరిసిన భక్త జనంతో బస్సు నిండిపోయి డ్రైవర్ బస్సు నడపడానికి నానవస్థలు పడుతున్నాడు. బస్సు నడుపుతుంటే ఆపమని బస్సులు కొడుతున్నారు. బస్సు ఆపితే పోనీయమని గొడవ చేస్తున్నారు . ఫుట్ పాత్ మీద క్రిందకు వేలాడుతూ అనేక జనం ప్రయాణం చేస్తున్నారు. చెప్తే వింటలేరు. మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి. ప్రయాణంలో పక్క నుండి ఆటో రావచ్చు, బైక్ వచ్చి కొట్టవచ్చు మాకు ఏమీ అవబడుతుంది. కింద పడి చచ్చిపోతారు. మాకు ఏం అర్థం అవుతుంది.మా చేతిలో ఒక స్టీరింగ్ ఉంటుంది. కేసులు మా మీద అయితాయి. ఒక డ్రైవర్ పది సంవత్సరాలు డ్యూటి చేయాలి. యాక్సిడెంట్ కేసు అయితే ఏడు లక్షలు జరిమానా కట్టాలి . నాకు భార్య పిల్లలు ఉన్నారు. కిరాయి ఇంట్లో జీవిస్తున్నాము. నేను చచ్చిపోతే నా కుటుంబం ఎక్కడికి పోవాలి. మా బ్రతుకులు రోడ్డు మీద బ్రతుకులు అయినాయి. బస్సు ఎక్కిన వాళ్లలో ఊరివాళ్లు ఒకరు కూడా ఉండరు. బస్సు. వెళ్ళిపోతే అరేయ్ నన్ను వదిలి పెట్టినావు అని ఊరెళ్ళి కొడతారు. దిగండి అమ్మ బస్సు ఫుల్ అయిందని చెప్పినా ఎవరు వినడం లేదు. డ్రైవర్ని,కండక్టర్ నినిందిస్తారు. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతారు. ఇదంతా ఏంది మేడం ఎందుకనాలి. తన గోడు విన్నవించుకున్నాడు. ప్రభుత్వం వేసిన బస్సులు సరిపోక ఇన్ని కష్టాలు మాకు, ప్రభుత్వానికి అర్థం కాదా, బస్సు నడపబట్టి రెండు రోజులు అవుతుంది. నిద్ర ఆగారాళ్లు లేవు, డ్రైవర్లకు కండక్టర్ గా ఉన్న బాధ ఎవరికి లేదు. మేము ఒక జీతగాండ్లము అని ఆర్టీసీ డ్రైవర్ మేడారం జాతర ఓ ఇంటర్వ్యూలో కన్నీటి పర్యంతమైనాడు.

# ఘనంగా గద్దెకు చేరిన సమ్మక్క



**ఫిబ్రవరి 22 వరంగల్ సిటీ** స్థానిక అమ్మవారిపేట నందు రెండేళ్లకోసారి ఘనంగా జరిగే సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది ఈ సందర్భంగా నేడు సమ్మక్కను గద్దెకు చేర్చడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మరియు 20000 మంది భక్తులతో ఘనంగా వేడుక నిర్వహించుకోవడం జరిగింది

# పలు కార్యక్రమంలో పాల్గొన్న అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ



**ములకలపల్లి ఫిబ్రవరి 22 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఈ కార్యక్రమంలో ములకలపల్లి ఎస్సై రాజమౌళి ములకలపల్లి మండల కాగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతయ్య గూడెం మాజీ సర్పంచ్ కారం సుధీర్ రామచంద్రపురం మాజీ సర్పంచ్ సున్నం సుధాకర్ గాడి తిరుపతిరెడ్డి, పిడెలు బుజ్జి, సురభి రాజేష్, కొండ్రు వీరభద్రం, మడకం రవి, నరసింహారావు, ముదిగొండ శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి తన తండ్రి నాలుగవ వర్ధంతి లో పాల్గొన్న

## అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ



**ములకలపల్లి ఫిబ్రవరి 22 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం లో మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి తన తండ్రి బత్తుల మల్లయ్య 4వ వర్ధంతిలో పాల్గొని గ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకరరావు, మాజీ సర్పంచ్ కారం సుదీర్ పిడేలు బుజ్జి గాడి తిరుపతి రెడ్డి, గుంపుల రవితేజ, శనగపాటి రవి, ఆర్ఎంపీ డాక్టర్ నాగరాజు, నల్లి రాము మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మరో రెండు గ్యారంటీల అమలు

**27 లేదా 29వ తేదీన ప్రారంభం...**
**గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు...**
**విధి విధానాలపై కేబినేట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...**




**హైదరాబాద్: ఫిబ్రవరి, 22**
గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క తో కలిసి కేబినెట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారుడు శ్రీ వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించే మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే పథకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు మరో రెండు గ్యారంటీలుగా గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ రెండు పథకాల అమలుకు సంబంధించిన ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు.ప్రజా పాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కు గ్యాస్ సిలిండర్ అందించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా.. ఏజెన్సీలకు చెల్లించాలా..? అందుకు ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే లబ్ధిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలని, ప్రజలకు అనువైన విధానాన్నిఅనుసరించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

అనుమానాలు అపోహాలకు తావు లేకుండా గృహ జ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని సీఎం విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు.

ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు నెంబర్లు, కనెక్షన్ నెంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలని సీఎం సూచించారు. విద్యుత్తు బిల్లు కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్నింటా ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్తు శాఖ తగినంత ప్రచారం కూడా చేపట్టాలన్నారు. తప్పులను సవరించుకున్నఅర్హులందరికీ తదుపరి నెల నుంచి ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. అర్హులందరికీ ఈ పథకంలో లబ్ధి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం స్పష్టం చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ డీఎస్ చౌహాన్, ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ శ్రీ రిజ్వీ, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ కు సన్మానం



**ముధోల్,ఫిబ్రవరి 21**
తానూర్ మండల ఇంచార్జీ ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ మోహన్ సింగ్ ను గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కారోబారిలు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో ఘనంగాసన్మానించారు, ఈ కార్యక్రమంలో కారోబారిసంఘం మండల అధ్యక్షుడు పి.నర్సారెడ్డి,ఉపాధ్యక్షుడు ఆనంద్,రాంచందర్,సాయినాథ్, పండరి,ఉత్తం రావు,సాయినాథ్,పాల్గోన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న తాటి



**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 22/**
గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నేత గోళ్ళ. ముత్తయ్య దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ముత్యాలమ్మ తల్లి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మెచ్చా నాగేశ్వరరావు





**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 22/** గురువారం మండల పరిధిలో గల భీమునిగూడెం (గ్రామం)లో ముత్యాలమ్మ తల్లి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యేమెచ్చా నాగేశ్వరరావు ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో రోడ్లు మరి అధ్వానంగా ఉండేవి అని ఎమ్మెల్యేగా మీరు (మెచ్చా నాగేశ్వరరావు) ఉన్నపుడు ప్రతి మట్టి రోడ్డుకి సీసీ రోడ్డు ఇవ్వడంతో ఇబ్బందీ లేకుండా ప్రజలు నివసిస్తున్నారని ఆ విషయంలో మెచ్చా గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాధారం మాజీ సర్పంచ్ నాగరాజు,సడియం వెంకటేశ్వరరావు,సున్నం ప్రసాద్,కలం రవి,కొర్సా చంటి,మడకం వెంకటేశ్వరరావు,వాడే లక్ష్మి నారాయణ,మహేష్,సతీష్,కలం వంశీ,సడియం సత్యనారాయణ,వీరయ్య,కాక ప్రసాద్,తదితరులు ఉన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

## మండల వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక



**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 22/** మార్చి 03వ తేదీ ఆదివారం నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమానికి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు ప్రాథమిక వైద్య అధికారిని డాక్టర్ ప్రియాంక ప్రకటనలో గురువారం తెలియజేశారు . మండల వ్యాప్తంగా రెండు రుట్స్ 24 బూత్యులు 0-5 సంవత్సరాల పిల్లలు మొత్తం 2489 మంది బాల, బాలికలు ఉన్నట్లు తెలియజేశారు. అదే విధంగా పి హెచ్ సి పరిధిలో రెండు వలస గ్రామాలు (కనకగిరి అటవీ ప్రాంతంలోని రాజిపల్లి నగర్) ( మద్దుకూరు మైగ్రేషన్), ఇటుక బట్టి వలస వాదులు మొత్తం 4 గుర్తించటం జరిగిదని, వారందరికీ కూడా పల్స్ పోలియో చుక్కలు వేసి విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మార్చి 3 నుండి 3 రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని మొదటిరోజు బూత్ లెవెల్ లో పిల్లలకు పోలియో చుక్కలు వెయటం జరుగుతుందని, మిగతా రెండు రోజులు మిగిలిపోయిన పిల్లల ఇంటికి వెళ్లి చుక్కలు వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ పుల్లమ్మ, హెచ్ ఇ ఓ కృష్ణయ్య, పి హెచ్ ఎన్ ఓ ఎస్థిరా రాణి, వైద్య శాల సిబ్బంది ఫార్మాసిటీ ప్రసాద్, ఎల్ టి కళ్యాణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# 28వ తారీకున జరుగనున్న సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ**
**జిల్లా స్థాయి కార్యక్రమం ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో**
**తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్**

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 22/**
గురువారం యర్రగుంట జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉండేటి ఆనంద్ కుమార్ పర్యవేక్షణలో విలేకరుల సమావే ఏర్పాటు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు మాట్లాడుతూ 28వ తారీకు జరగబోయే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యర్రగుంట లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా అగ్రికల్చర్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఆదేశాల మేరకు




జిల్లా స్థాయి లో ఒక రోజు సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మూడు అంశాలు పై సైన్స్ ఫెయిర్ జరుగుతుందని ఆరోగ్యం, లైఫ్ స్టైల్, ఎన్విరాన్మెంట్, వ్యవసాయ అనే అంశాలపై రూపొందించిన ఎగ్జిబిషన్ మాత్రమే ఈ ప్రోగ్రాం లో ప్రదర్శన ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల (6 నుండి 9వ తరగతి) విద్యార్థిని విద్యార్థులు మాత్రమే పాల్గొనటానికి అర్హులని తెలిపారు. సీనియర్స్ జూనియర్స్ విభాగాలు ఉండవని ప్రతి పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడు ముగ్గురు విద్యార్థులు పాల్గొనాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ఫిబ్రవరి 22వ తేదీ నుండి 27 తేదీ వరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొనే వారికి ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులు తమ వెంట పాఠశాల రౌండ్ స్టాంపును తీసుకొని రావాలని సూచించారు. పూర్తి వివరాల 9247296012 9010335333 ఈ నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవాలి అన్నారు.

# ఈనెల 27న బుగ్గపాడు పోడు భూముల సర్వే

## జాయింట్ సర్వేకు ఆదేశించిన కల్లూరు ఆర్డీవో



**సత్తుపల్లి: ఫిబ్రవరి, 22**

సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ చొరవతో సత్తుపల్లి : గత ఎనిమిది సంవత్సరాల నుండి రుద్రాక్ష పల్లి రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 360, 361, 343 నుండి 359 వరకు గల భూములపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సామేలు భూ పోరాటం జరుగుతున్నది. ఈ క్రమంలో ఆయన సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద దృష్టికి తీసుకెళ్లగా ఆమె సర్వ తీసుకుని ఫారెస్ట్ అధికారులతో రెవెన్యూ అధికారులతో పలుమార్లు చర్చలు జరిపి ఎట్టకేలకు ఈనెల 27న అట్టి భూములపై జాయింట్ సర్వే నిర్వహించి రుద్రాక్ష పల్లి, బుగ్గపాడు, గాంధీనగర్, అలిపుర, చంద్రయ్యపాలెం, నాగుపల్లి గ్రామాలలోనే సుమారు 700 మంది ఇళ్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని ఆర్డీవో చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పరిశీలించబడని సమస్యను పరిష్కారదీసిగా ఎంతో కృషిచేసిన సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి దయానందుకు, అలాగే కల్లూరు ఆర్డీవోకు, ఫారెస్ట్ అధికారులకు నిరుపేదలైన ఆ గ్రామాల ప్రజల తరపున మద్దిశెట్టి సామేలు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసిసి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పౌల్ట్రీపై బర్డ్ ఫ్లూ టెర్రర్.. అయ్యబాబోయ్.! ఏకంగా రోజుకు ఇన్ని కోట్లు నష్టమా.?



**వరంగల్ న్యూస్ :**మొన్న నెల్లూరు.. ఇప్పుడు చిత్తూరు జిల్లాలను బర్డ్ ఫ్లూ వణికిస్తోంది. చికెన్ ముట్టుకోవాలంటేనే మాంసం ప్రియులు వణికిపోయేలా చేస్తోంది. ఈ ఫ్లూ దెబ్బకు.. ఫౌల్ట్రీ ఇండస్ట్రీ విలవిలలాడుతోంది. మూడు గుడ్లు ఆరు కోళ్లు అన్నట్టుగా సాగిన వ్యాపారం కాస్తా.. కొక్కెర తగిలిన కోడిలా ఒక్కసారిగా ఢీలా పడింది. ఏపీలో బర్డ్ ఫ్లూ అలజడి రేపుతోంది. వారం క్రితం నెల్లూరు జిల్లాలో బయటపడిన ఈ ఫ్లూ ఇప్పుడు చిత్తూరుకు పాకింది. రోజూ వందలకొద్దీ కోళ్లు చనిపోతుండటంతో.. చికెన్ అమ్మకాలు, ఎగుమతులపై ఆంక్షలు విధించారు అధికారులు. దీంతో పౌల్ట్రీ రంగంపై ఆధారపడ్డ రైతాంగం లబోదిబోమంటోంది. అటు వ్యాపారులు సైతం నష్టపోయే పరిస్థితులు వచ్చాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏడాదికి 10 లక్షల ఫారం కోళ్లు, 7 లక్షల పెరటి కోళ్లు పెంపకం జరుగుతుండగా.. ఏటా రూ. 800 కోట్ల మేర పౌల్ట్రీ బిజినెస్ జరుగుతోంది. ఏడాదికి 37,089 మెట్రిక్ టన్నుల కోళ్లు, 10.73 లక్షల కోడిగుడ్లను హేచరీస్ సంస్థలు, రైతులు ఉత్పత్తి చేస్తున్నారు. సరాసరి రోజువారీగా రూ. 5 కోట్ల వ్యాపారం చేస్తున్నారు. లేటెస్ట్‌గా బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ఫౌల్ట్రీ వాహనాలను చెక్‌పోస్టుల దగ్గర అధికారులు నిలిపివేస్తుండటంతో.. రోజుకి 5కోట్ల వ్యాపారం ఆగిపోతోందంటూ పౌల్ట్రీ రైతుల ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.
రోజువారీగా బెంగళూరు పాండిచ్చేరి, చెన్నైలకు కోళ్లు, కోడిగుడ్లు ఎగుమతులు చేస్తున్న చిత్తూరు జిల్లాలోని హెచరీస్ సంస్థలు ఎగుమతులు లేక తీవ్రంగా నష్టపోతున్నాయి. జిల్లాలోని పౌల్ట్రీ ఉత్పత్తులను అనుమతించని తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల తీరు ఇబ్బందిగా మారింది. దీంతో బార్డర్ చెక్ పోస్టుల దగ్గరే పౌల్ట్రీ రంగం ఉత్పత్తులను రవాణా చేస్తున్న వాహనాలు నిలిచిపోతున్నాయి. మరోవైపు బర్డ్ ఫ్లూ నేపథ్యంలో యంత్రాంగం కూడా అలెర్ట్ అయ్యింది. చిత్తూరు జిల్లాలో 31 ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసింది. పిపిఈ కిట్లు, క్రిమిసం హారక మందులు అందుబాటులో ఉంచింది. పశువైద్య సిబ్బంది ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. చికిత్స, టీకా లేని బర్డ్ ఫ్లూ ను కేవలం నివారించడం ఒక్కటే మార్గం అంటోంది ప్రభుత్వ యంత్రాంగం. వైరస్ బయటపడిన నెల్లూరు జిల్లా నుంచి పౌల్ట్రీ ఎగుమతులను పూర్తిగా నిలిపివేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## జె పి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సీఐ ఇంద్రసేనారెడ్డి



**జూలూరుపాడు ఫిబ్రవరి,22:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం పుల్లుడు తండా కు చెందిన బాదవత్ శాంతి ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడి లేచి నడవలేని నిస్సహాయ స్థితిలో ఉంది . ఆ కుటుంబానికి జె పి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి చేతుల మీదుగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, చిన్న వయసులోనే జెపిఆర్ ట్రస్ట్ స్థాపించి ఈ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు తన వంతు సహాయం చేస్తున్న ఇడుపుల రాజును అభినందించారు.ఈ కార్యక్రమంలో జెపిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు, గార్లపాటి గణేష్, ఇంటిలిజెన్స్ మురళి , రత్నం .తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి





**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 22,ల**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా ఆడిటోరియంలో పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి ట్రస్టు ద్వారా నిరుపేదలకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి గురువారం నాడు నిర్వహించారు. నంద్యాల పట్టణ సమీపంలోని శాంతిరామ్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ డాక్టర్లు రోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ క్యాంపులో 200 మంది వైద్యం పరీక్షలు చేయించుకున్నట్లు డాక్టర్లు తెలిపారు. మెడికల్ క్యాంపులో పాల్గొన్న ప్రజలకు ఉచితంగా భోజన వసతి కల్పించినట్లు ట్రస్టు చైర్మన్ పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి గురువారం నాడు తెలిపారు. అనంతరం మెడికల్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్లను పోతిరెడ్డివెంకట సుబ్బారెడ్డి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సాయిబాబా, గూటం కంబయ్య, హ్యూమన్ రైట్స్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## 2 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయ శంకుస్థాపన





**నంద్యాల జిల్లా**

నందికొట్కూరు పట్టణంలో రూ. 2కోట్ల 32లక్షలతో నూతన మున్సిపాలిటీ కార్యాలయం నిర్మాణం చేపట్టేందుకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో శిలాఫలకం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.– శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కృషితో నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని...– సీయం జగన్ నందికొట్కూరు మున్సిపాలిటీ కి ప్రత్యేక నిధులు కేటాయించడంతో ప్రతి వార్డులో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయగలిగామన్నారు.– గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ప్రస్తుతం ఉన్న పాత కార్యాలయం లోనే సేవలందిస్తూ విధులు నిర్వహిస్తున్నారు.– ప్రస్తుత జనాభా పెరుగుదల కారణంగా కార్యాలయంలో ప్రత్యేక విభాగాలు లేకా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న దాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన కార్యాలయం నిర్మించుటకు ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం కోసం రూ.2.32 కోట్ల మంజూరు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అర్షపోగు ప్రశాంతి, కో ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాస రెడ్డి, అబ్దుల్ గఫార్ కౌన్సిలర్ లు కాటెపోగు చిన్నరాజు, అల్లురి క్రిష్ణ, షేక్ నాయబ్, శాలి భాష, ఆర్ట్ శ్రీను, సప్లయర్ సత్యనారాయణ , వి.ఆర్ శ్రీను, రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, లాలు ప్రసాద్, పి.శాంత కుమారి, మనపాడు అశోక్, షేక్ అబ్దుల్ రవూఫ్, గుర్రాల భాస్కర్ రెడ్డి, చెరుకు సురేష్, అబ్దుల్ హమీద్, కురువ శ్రీను, బొల్లెద్దుల రామక్రిష్ణ, చాంద్ భాష, రవింద్రా రెడ్డి, ఉస్మాన్ బేగ్, జె.రాధిక వైసిపి నాయకులు ఆర్.టి.సి బాబు, నరేష్ రెడ్డి, పి.రమేష్ తదీతరులు పాల్గొన్నారు.



**మేడారం జంపన్న వాగులో జన ప్రవాహం..**

భక్త జనంతో క్రిక్కిరిసిన మేడారం జంపన్న వాగు..

## నకిలీ ఆయిల్ విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు

**పటాన్చెరు**

నకిలీ క్యాస్ట్రాల్ ఆయిల్ విక్రయిస్తున్న ముగ్గురిపై అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ సోమేశ్వరి తెలిపిన వివరాలు ప్రకారం క్యాస్ట్రాల్ ఆయిల్ కంపెనీ లీగల్ అడ్వైజర్ శశిధర్ రావు ఫిర్యాదు మేరకు అమీన్పూర్ పట్టణంలోని యూకే ఆటోమొబైల్స్, శ్రీ సాయిరాం బైక్ పాయింట్, కిష్టారెడ్డిపేటలోని సూరి ఆటోమొబైల్స్ దుకాణాల్లో పోలీసులు సోదాలు చేయగా క్యాస్ట్రాల్ ఆయిల్ మైమరిపించేలా ఉన్న 29 డబ్బాలను గుర్తించారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా నకిలీ వాటిని గుర్తించి మూడు దుకాణాలపై కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పటాన్చెరు** చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై అందయ్య తెలిపిన వివరాలు ప్రకారం గత ఏడాది అక్టోబర్ పదవ తేదీన ఓ గుర్తు తెలియని మతిస్థిమితం సరిగ్గా లేని వ్యక్తి(60)ని లారీలో తీసుకొని వచ్చి ఇస్నాపూర్ కూడలిల్లో వదిలి వెళ్ళిపోయారు. విషయం గుర్తించిన స్థానికులు అతన్ని సంగారెడ్డి ఆస్పత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు పటాన్చెరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ మద్దతు







**అమీన్పూర్** మున్సిపల్ పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ మద్దతు అందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని లింగమయ్య కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో గురువారం ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్టా, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మహోత్సవంలో పాల్గొన్న ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, కొల్లూరు యాదగిరి , దాస్ యాదవ్, పాల్గొన్నారు.

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

లింగమయ్య కాలనీలో జరిగిన శ్రీ సీతారామ ఆంజనేయ ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి వేద పండితుల ఆశీస్సులు తీసుకున్నారు

# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

## వలంటీర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ

**రాజమహేంద్రవరం,ఫిబ్రవరి22:** దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను, అనుబంధంగా వాలంటీర్ సేవా వ్యవస్థను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాజమహేంద్రవరం రూరల్ వైసీపీ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన వాలంటరీలకు వందనం కార్యక్రమానికి మంత్రి వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర, పురస్కార అవార్డులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి అందజేశారు. అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా సేవా వజ్ర కింద సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ తో పాటు 30 వేల రూపాయల నగదు, సేవా రత్న కింద సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ తో పాటు 20 వేల రూపాయల నగదు, సేవా మిత్ర కింద సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ తో పాటు 15 వేల రూపాయల నగదును అందించి సత్కరించారు. కడియం మండలంలో 482 మంది వాలంటీర్లకు ప్రోత్సాహాన్ని అందించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి రాజ్ మనోజ్, వైసీపీనాయకులు గిరజాల బాబు,హాళయాదల సతీష్ చంద్ర స్టాలిన్, రాష్ట్ర దేవాంగ దొంతంశెట్టి చిన వీరభద్రయ్య, తడాల చక్రవర్తి, ఈలి గోపాలరావు, టేకి శ్రీనివాస్, దాసరి శేషగిరి, లావేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ నటి రియా చక్రవర్తికి ఊరట..!

## సీబీఐ లుక్‌అవుట్ సర్క్యులర్ రద్దు చేసిన బాంబే హైకోర్టు..!

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మృతి కేసులో నటి రియా చక్రవర్తితో పాటు ఆమె కుటుంబ సభ్యులపై సీబీఐ జారీ చేసిన లుక్‌అవుట్ సర్క్యులర్‌ను బాంబే హైకోర్టు గురువారం రద్దు చేసింది. రియా చక్రవర్తి, ఆమె సోదరుడు షోవిక్, తండ్రి రిటైర్డ్ లెఫ్టినెంట్ కర్నల్ ఇంద్రజిత్ చక్రవర్తి విదేశాలకు వెళ్లకుండా జారీ చేసిన లుక్‌అవుట్ సర్క్యులర్‌ను జస్టిస్ రేవతి మోహితే, మంజుషా దేశ్‌పాండే నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం రద్దు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది.కేసు విచారణ సమయంలో సీబీఐ ఎల్‌ఓసీ రద్దు చేయడాన్ని వ్యతిరేకించింది. సీబీఐ తరపు న్యాయవాది శ్రీరామ్ శిర్సత్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేసేందుకు నాలుగు వారాల పాటు స్టే విధించాలని ధర్మాసనాన్ని కోరారు. అయితే, ఇందుకు కోర్టు నిరాకరించింది. ఇదిలా ఉండగా.. 14 జూన్ 2020న నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ముంబయిలోని తన ఫ్లాట్‌లో శవమై కనిపించాడు. ఈ కేసు రియా చక్రవర్తి చుట్టూ తిరుగుతూనే ఉన్నది.

ప్రస్తుతం మృతిపై ఇంకా దర్యాప్తు కొనసాగుతూనే ఉన్నది. నటుడి మృతి కేసులో రియా చక్రవర్తితో పాటు ఆమె కుటుంబం సైతం అనేక ఆరోపణలు వచ్చాయి.కుటుంబంతో కలిసి రియా సుశాంత్‌కు డ్రగ్స్ ఇచ్చిందని ఓ ఆరోపణ. ఈ కేసులో సుశాంత్‌తో పాటు ఆమె సోదరుడు సైతం అరెస్టు అయ్యారు. ఆ తర్వాత కోర్టు బెయిల్ మంజూరవగా విడుదలయ్యాయి. అయితే, ఇప్పటికీ మృతిపై చాలా కేసులు పెం డింగ్‌లోనే ఉన్నాయి. నటుడి మృతి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రియా కుటుంబం విదే శాలకు పారిపోకుండా సీబీఐ లుక్‌అవుట్ సర్క్యులర్ జారీ



చేసింది. ఇటీవల రియా బాంబే హైకో ర్టును ఆశ్రయించింది. ఈ మేరకు విచారణ జరిపిన కోర్టు సర్క్యులర్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# పెళ్లిపై మరోసారి క్లారిటీ ఇచ్చిన యాంకర్ ప్రదీప్

టాలీవుడ్ యాంకర్ ప్రదీప్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నాడు. ఇండస్ట్రీలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ గా ఉన్న ప్రదీప్ త్వరలోనే పెళ్లి చేసుకుబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.టాలీవుడ్‌లో ఉన్నప్రముఖ యాంకర్‌లలో ప్రదీప్ మాచిరాజు కూడా ఒకరు. చిన్నతెరపై తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రదీప్ తన యాంకరింగ్‌తో ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నాడు. ముఖ్యంగా ప్రదీప్ కామెడీ టైమింగ్ బాగా నచ్చుతుందని అభిమానులు చెబుతుంటారు. తనకు ఉన్న క్రేజ్‌తో '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' అనే సినిమాతో హీరోగా మారి అలరించాడు. ఇదిలాఉండగా.. కొంతకాలంగా యాంకర్ ప్రదీప్ పెళ్లి చేసుకోబోతున్నాడని వార్తలు వస్తున్నాయి.

ఆ మధ్యన, పొలిటికల్ లీడర్ కూతురితోనే అతని వివాహం అని వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే. గతంలో కూడా అతని పెళ్లిపై రకారకాల వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలు తాజాగా మళ్లి వైరల్ అయ్యాయి.అయితే తన పెళ్లిపై ప్రదీప్ క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ప్రదీప్ తన చిన్న నాటి ఫ్రెండ్ ను ప్రేమిస్తున్నాడట.. ఆమెను పెళ్లి చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. కాగా దీనిపై ప్రదీప్ ఎప్పుడు గుడ్ న్యూస్ చెబుతారో చూడాలి.



## మిలాన్ ఫ్యాషన్ వీక్‌లో రష్మిక ర్యాంప్ వాక్..

### కొత్త లుక్‌లో దర్శనమిచ్చిన నేషనల్ క్రష్




తిరుగులేని విజయాలతో దూసుకుపోతున్న కన్నడ సోయగం రష్మిక మందన్న ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వచ్చిన 'పుష్ప' చిత్రంలో శ్రీవల్లి పాత్రతో దేశవ్యాప్తంగా యువ తరానికి చేరువకావడమే కాకుండా నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకుంది.

ఇటీవల విడు దలైన 'యానిమల్' సినిమాలో గీతాంజలి పాత్రలో అద్భుత అభినయంతో మరింత పేరు సంపాదించుకుంది. నటన పరంగానే కాదు, ఫ్యాషన్ రంగంలో కూడా రష్మిక ముందుంటుంది. నిత్యం ట్రెండీ దుస్తుల్లో నెట్టింట సందడి చేస్తుంటుంది. తాజాగా ర ష్మిక కొత్త లుక్‌లో దర్శన మిచ్చింది. ఇటలీలోని మిలాన్ నగ రంలో జరుగుతున్న ఫ్యాషన్ షోలో పాల్గొని సందడి చేసింది. ఫిబ్రవరి 20 నుంచి 26 వరకు జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన మి లాన్ ఫ్యాషన్ వీక్ 2024 పాల్గొని ర్యాం ప్‌పై వాక్ చేసింది. రష్మిక జపనీస్ ఫ్యాషన్ లేబుల్ అయిన ఒనిత్సుకా టైగర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన బ్రాండ్ తర ఫున ఈ ఫ్యాషన్ షోలో పాల్గొంది. బ్లాక్ డ్రెస్, షార్ట్ హెయిర్ స్టైల్‌తో ర్యాంప్‌పై వాక్ చేసి సందడి చేసింది. ఇందుకు సంబ ంధి ంచిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# అన్నాడీఎంకే మాజీ నేత ఏవీ రాజుకు లీగల్ నోటీసులు పంపిన త్రిష

తనను కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసినందకు గానూ అన్నాడీఎంకే మాజీ నేత ఏవీ రాజు ప్రముఖ నటి త్రిష కృష్ణన్ చర్యలు తీసుకుంది. ఈ మేరకు పరువు నష్టం కేసు పెట్టింది. తన లాయర్ ద్వారా ఏవీ రాజుకు లీగల్ నోటీసులు పంపింది. ఈ విషయాన్ని త్రిష గురువారం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ మేరకు లీగల్ నోటీసుల ఫొటోలను కూడా నెటిజన్లతో పంచుకుంది.ఇంతకీ ఏం జరిగిందంటే..కాగా, అన్నాడీఎంకే తమిళనాడు ఏఐఏడీఎంకే నేత ఏవీ రాజుకీ, అన్నాడీఎంకే పార్టీ ఎమ్మెల్యే జీ వెంకటాచలానికి మధ్య వివాదం కొనసాగుతున్నది. ఈ క్రమంలో ఏవీ రాజు.. వెంకటాచలాన్ని ఉద్దేశించి విమర్శలు చేస్తూ మధ్యలో హీరోయిన్ త్రిష కృష్ణన్ పేరును ప్రస్తావించాడు. అంతటితో ఆగకుండా ఆమె వ్యక్తిగత జీవితంపై సంచలన కామెంట్స్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైర్ అయ్యింది. దీనిపై త్రిష సైతం మండిపడింది. ప్రజల దృష్టిని ఆకర్షించడానికి ఏ స్థాయికైనా దిగజారగల ఇలాంటి నీచమైన మనుషులను మళ్లీ మళ్లీ చూడడం మరింత ఘోరంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. తన ఓపిక నశించిందని.. ఇక అలాంటి వ్యక్తులను క్షమించనని.. వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఎవరు మాట్లాడినా లీగల్ డిపార్ట్‌మెంట్ నుంచే సమాధానం వస్తం దంటూ హెచ్చరించింది. ఏవీ రాజు వ్యాఖ్యలపై పలువురు సినీ తారలు కూడా మండి పడ్డారు.త్రిషకు క్షమాపణలుదీంతో ఏవీ రాజు.. త్రిషకు క్షమాపణలు కూడా చెప్పారు. తన ప్రకటనను తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. నటిపై అలాంటి వ్యాఖ్యలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు. అలాగే, దర్శకుడు చరణ్, నటుడు కరుణాదాస్‌తో పలువురికి క్షమాపణలు చెబుతున్నానని.. ఎవరి



మనోభావాలు దెబ్బతిన్నట్లయితే క్షమించాలని కోరారు.ఇక త్రిష సినిమాల విషయానికి వస్తే చివరిసారిగా 'లియో' చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం ఐదు సినిమాల్లో నటిస్తున్నది.

# ఇదేం మాస్ రా మావా.. స్మశాన వాటికలో

## 'గీతాంజలి మళ్లీ వచ్చింది' టీజర్ లాంచ్





టాలీవుడ్ హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంజలి 50వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివతుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొత్త సంవత్సరం కానుకగా మూవీ నుంచి అంజలి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు హీరో సునీల్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది.

ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈనెల 24న రాత్రి 7 గంటలకు బేగంపేట్ శ్మశాన వాటికలో టీజర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించిన ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. అయితే స్మశాన వాటికలో టీజర్ లాంచ్ ఏంటి అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు ఇండియన్ ఇండస్ట్రీలో ఎప్పుడు లేని విధంగా స్మశాన వాటికలో టీజర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించడం ఇదే తొలిసారి. దీంతో శ్మశాన వాటికలో టీజర్ లాంఛ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

# థియేటర్‌లోకి వస్తుందనుకుంటే..

## సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసిన క్రైమ్ థ్రిల్లర్



శ్రీవిష్ణు హీరోగా వచ్చిన రాజ రాజ చోర సినిమాలో కథానాయికగా మెప్పించిన సునయిన గుర్తుందా! ఆ సినిమా హిట్ కావడంతో బ్రేక్ వస్తుందని అనుకున్నప్పటికీ సునయినకు పెద్దగా కలిసి రాలేదు. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని ఒక క్రైమ్ థ్రిల్లర్ మూవీలో నటించింది. ఆ సినిమా పేరు రెజీనా. తమిళంలో తెరకెక్కిన ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేయాలని మేకర్స్ భావించారు. గత ఏడాది జనవరి 23న ముహూర్తం కూడా పెట్టుకున్నారు. ఈ క్రమంలో తెలుగులో పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేశారు. కానీ సరిగ్గా అదే రోజున తెలుగు సినిమాలు ఉండటంతో రెజీనా మూవీకి థియేటర్లు పెద్దగా దొరకలేదు. కన్నడ, మలయాళ భాషల్లోనూ ఇంచుమించు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. దీంతో చేసేదేమీ లేక అనుకున్న టైమ్‌కు కేవలం తమిళంలో మాత్రమే విడుదల చేశారు మేకర్స్.మంచి అంచనాల మధ్య తమిళంలో విడుదలైన రెజీనా సినిమాను ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. సినిమా డిజాస్టర్ కావడంతో ఇతర భాషల్లో రిలీజ్ చేయడానికి డిస్ట్రిబ్యూటర్స్ ముందుకు రాలేదు. దీంతో ఇతర భాషల్లో విడుదల చేయాలన్న ఆలోచనను మేకర్స్ విరమించుకున్నారు. అప్పటు న్ంచి ఈ సినిమాపై ఎలాంటి అప్‌డేట్ లేదు. ఇన్నాళ్లకు అంటే దాదాపు 8 నెలల తర్వాత ఈ సినిమా సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ఇవాల్టి నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోస్‌లో తెలుగు వర్షన్ స్ట్రీమింగ్ అవుతున్నది. నిజానికి రెజీనా మూవీ తమిళ వర్షన్ ఇప్పటికే అమెజాన్ ప్రైమ్ వీడియోస్‌లో ఉంది.

ఇప్పుడు తెలుగుతో పాటు కన్నడ, మలయాళ వర్షన్‌ను కూడా ఓటీటీలో అందుబాటులోకి తీసుకొ చ్చారు.భర్త మరణంపై ఓ మహిళ ఎలా ప్రతీకారం తీర్చుకున్నదే కథాంశంతో క్రైమ్ థ్రిల్లర్‌గా రెజీనా సినిమా తెరకెక్కింది. ఈ సినిమాకు డొమిన్ డిసిల్వా దర్శకత్వం వహించాడు. కేజీఎఫ్ ఫేమ్ అనంత నాగ్ కీలక పాత్రలో నటించారు. అయితే ఈ సినిమా కంటెంట్‌లో కొత్తదనం లేకపోవడంతో ప్రేక్షకులకు అంతగా కనెక్ట్ కాలేదు. దీంతో కోలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. మరి ఓటీటీలో అయినా ఈ సినిమా తెలుగు ఆడియన్స్‌ను మెప్పిస్తుందేమో చూడాలి.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com